# మనుష్యుడు ఏపాటివాడు?

మొదటి పాఠం

## ఆదియందు

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీక్షలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాఠశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక

ఉపోద్ఘాతం ........................................ 1
సృష్టి ........................................ 2
బైబిలు కథనములు ........................................ 3
చారిత్రికత ........................................ 5
ఆదికాండము ........................................ 6
పాత నిబంధన ........................................ 7
క్రొత్త నిబంధన ........................................ 8
ఆధిక్యత ........................................ 9
కూర్పు ........................................ 11
భౌతిక శరీరము ........................................ 12
అభౌతిక ప్రాణము ........................................ 14
ఆరంభము ........................................ 16
అమరత్వము ........................................ 17
ముక్కోణ విభజన ........................................ 18
నిబంధన ........................................ 19
దేవుని దయ ........................................ 22
మానవ స్వామిభక్తి ........................................ 24
యాజక బాధ్యతలు ........................................ 24
రాజరిక బాధ్యతలు ........................................ 26
పరిణామాలు ........................................ 28
ముగింపు ........................................ 30



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# మనుష్యుడు ఏపాటివాడు?

మొదటి పాఠం

ఆదియందు

## ఉపోద్ఘాతం

మీరెప్పుడైనా ఒక సంభాషణ జరుగుతుండగా మధ్యలో ప్రవేశించుట జరిగిందా? లేక ఒక ప్రదర్శన ఆరంభమైన తరువాత చూచుటకు వెళ్లుట జరిగిందా? లేక ఒక క్రీడా కార్యక్రమమునకు ఆలస్యంగా వెళ్లుట జరిగిందా? ఇలా జరిగియుంటే, ఒక విషయము యొక్క ఆరంభము తెలియకపోతే ఎంత అయోమయంగా ఉంటుందో మీకు అర్థమవుతుంది. ఒక కథ యొక్క ఆరంభము ఏమిటో మనకు తెలియనప్పుడు, కొన్ని విషయములు ఎందుకు ప్రాముఖ్యమైనవో అర్థము చేసుకొనుటలో, కథానాయకులు మరియు ప్రతినాయకులు ఎవరో, ఆ కథ యొక్క సందేశము ఏమిటో తెలుసుకొనుట కష్టమవుతుంది. మానవ జాతి విషయములో కూడా ఇలాంటిదే వాస్తవమైయున్నది. మనము ఇక్కడి వరకు అసలు ఎలా వచ్చాము, మన పరిస్థితులు ఇలా ఎందుకు ఉన్నాయి, మరియు మనము ఏమి చేయవలసియున్నది అను విషయములను గూర్చి తెలుసుకొనుట మన జీవితములలోని విషయములను గూర్చి అర్థము చేసుకొనుటలో మరియు వాటిని నియంత్రించుటలో సహాయకరముగా ఉంటుంది.

*మనుష్యుడు ఏపాటివాడు?* అను మన పాఠ్యక్రమములో ఇది మొదటి పాఠము, మరియు దీనికి “ఆదియందు” అను శీర్షికనిచ్చాము. ఈ పాఠంలో, దేవుడు మనలను మొదటిగా సృష్టించి, ఏదెను తోటలో ఉంచినప్పుడు మనుష్యులు ఎలా ఉండేవారో మనము చూద్దాము. ఈ పాఠ్యక్రమము యొక్క శీర్షికయైన *మనుష్యుడు ఏపాటివాడు?* లేఖనములలో అనేకసార్లు కనిపిస్తుంది కాబట్టి, ఇది క్రైస్తవులకు సుపరిచితమైనదిగా ఉన్నది. ఉదాహరణకు, కీర్తనలు 8:4లో ఇలా వ్రాయబడియున్నది:

> నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు? నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు? (కీర్తనలు 8:4)

“మనుష్యుడు ఏపాటివాడు?” అని బైబిలు పాత్రలు లేక రచయితలు అడిగిన ప్రతిసారి, వారు మానవాళి యొక్క స్వభావమును గూర్చి ప్రశ్నిస్తారు. వారు ఇలాంటి విషయములను తెలుసుకోగోరారు: దేవునికి మనకు సంబంధం ఏమిటి, భూమి మీద మనకివ్వబడిన పాత్ర ఏమిటి, మనలో ఎలాంటి నైతిక సామర్థ్యతలు ఉన్నాయి. అధికారిక వేదాంతశాస్త్ర పదములలో మాట్లాడితే, వారు ఆంథ్రోపాలజీ లేక మానవశాస్త్రమునకు సంబంధించిన ప్రశ్నలను అడుగుతారు. “మానవశాస్త్రము” అను పదము రెండు గ్రీకు పదములలో నుండి వెలువడుతుంది: *ఆంథ్రోపోస్* అనగా “మనుష్యుడు” లేక “మానవుడు”; మరియు *లోగోస్* అనగా “అధ్యయనం.” కాబట్టి, ఆంథ్రోపాలజీ లేక మానవశాస్త్రము అనగా:

> మానవులను గూర్చి అధ్యయనం చేయుట

లేక వేదాంతశాస్త్ర పరిభాషలో:

> మానవ సిద్ధాంతము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ప్రాపంచిక అధ్యయనాలలో, “మానవశాస్త్రము” మానవుల యొక్క సమాజము, సంస్కృతి, భౌతికశాస్త్రము మరియు అభివృద్ధి వంటి విషయముల మీద దృష్టిపెడుతుంది. అయితే వేదాంతశాస్త్ర సంబంధమైన మానవశాస్త్రము మరింత సంకుచితమైనదిగా ఉన్నది. 1873 నుండి 1957 మధ్య కాలములో నివసించిన లూయిస్ బెర్కాఫ్, తాను వ్రాసిన *సిస్టమాటిక్ థియోలాజీ*లోని రెండవ భాగములోని మొదటి అధ్యాయములో దీనిని ఈ విధంగా నిర్వచించాడు:

> వేదాంతశాస్త్ర మానవశాస్త్రము మానవుని గూర్చి మరియు దేవునితో అతడు కలిగియున్న అనుబంధము మరియు కలిగియుండవలసిన అనుబంధమును గూర్చి మాత్రమే మాట్లాడుతుంది.

మరొక మాటలో, వేదాంతశాస్త్రమునకు సంబంధించినంత వరకు, మానవశాస్త్రము అనునది *స్వయంగా* మానవాళిని గూర్చిన అధ్యయనముగాను మరియు దేవునితో అది కలిగియున్న *అనుబంధము* యొక్క అధ్యయనముగాను ఉన్నది.

మానవులు ఆదియందు ఏ విధంగా ఉండేవారు అను విషయమును చర్చించు మన పాఠము మూడు భాగములుగా విభాగించబడింది. మొదటిగా, మనము మానవాళి యొక్క సృష్టిని చూద్దాము. రెండవదిగా, మన అస్తిత్వము యొక్క కూర్పును వర్ణించుదాము. మరియు మూడవదిగా, దేవునితో మానవాళి యొక్క ఆరంభ నిబంధన అనుబంధమును చూద్దాము. మానవాళి యొక్క సృష్టిని పరిశీలిస్తూ ఆరంభించుదాము.

## సృష్టి

మోషే ఆదికాండమును వ్రాసిన పురాతన పశ్చిమ ఆసియాలో సృష్టి వృత్తాంతములు చాలా ప్రాముఖ్యమైనవిగా ఉండేవి. లోకము సంపూర్ణ స్థితిలో ఏ విధంగా ఉండాలి అను విషయమును బైబిలుకు బయట ఉన్న సంస్కృతులలోని సృష్టి వృత్తాంతములు వివరించేవి. దేవతలు లోకమును వాస్తవముగా ఆరంభించిన విధానమును, దానిలోని సృష్టములకు వారు పురమాయించిన పాత్రలను అవి వర్ణించాయి. లేఖనము కూడా సృష్టి వృత్తాంతములను ఇలాంటి విధములుగానే ఉపయోగిస్తుంది.

అవును, పురాతన ఇశ్రాయేలు చుట్టు ఉన్న సంస్కృతులలోని సృష్టి వృత్తాంతములు అబద్ధములైయున్నవి. వారు సృష్టి కార్యములను అబద్ధ దేవతలకు ఆపాదించారు. సరికాని సామాజిక మరియు రాజకీయ నిర్మాణములను అభివృద్ధి చేయుటకు, మరియు మానవాళికి ఇతర సృష్టములకు మధ్య ఉన్న అనుబంధములను వక్రీకరించుటకు వారు తాము కల్పించిన కథలను ఉపయోగించారు.

భిన్నముగా, లోకములో మానవాళి ఏవిధంగా కార్యము చేయుటకు రూపొందించబడినదో వివరించుటకు, బైబిలు సృష్టి యొక్క నిజమైన వృత్తాంతమును అనుబంధపరుస్తుంది. ఇందు మూలముగానే లోకము ఏ విధముగా పని చెయ్యాలి మరియు నైతికముగా మానవులు ఎలాంటి పాత్రను పోషించాలి అను విషయములను రుజువు చేయుటకు బైబిలులోని అనేక ఇతర భాగములు సృష్టి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వృత్తాంతములను ఉపయోగిస్తాయి. వేదాంతవేత్తలు ఈ బాధ్యతలను కొన్నిసార్లు “సృష్టి నియమములు” అని పిలుస్తారు, ఎందుకంటే ఇవి:

> దేవుని సృష్టి కార్యములు స్థాపించిన నైతిక అర్హతలైయున్నవి.

దేవుని కార్యములు పరిపూర్ణమైయున్నవి, కాబట్టి, మన స్వభావము కొరకు కూడా అవి ప్రమాణములుగా ఉన్నవి అనునది ఇక్కడ ఆలోచన.

ఆది. 1:28లో “మీరు ఫలించి అభివృద్ధిపొందుడి” అని దేవుడిచ్చిన ఆజ్ఞ వలె కొన్నిసార్లు ఈ నియమములు ప్రత్యక్షంగా ఉన్నాయి. కాని విశ్రాంతి దినమును పవిత్రమైన దినముగా ఆచరించుట వంటి నియమములు పరోక్షంగా ఉన్నాయి. మానవులు ప్రతి ఏడవ దినమున విశ్రాంతి తీసుకోవాలని సృష్టి వృత్తాంతములు ప్రత్యక్షంగా తెలియపరచవు. అయితే నిర్గమ. 20:11లోని పది ఆజ్ఞలలో, దేవుడు ఆరు దినములు పని చేసి ఏడవ దినమున విశ్రాంతి తీసుకొనిన పద్ధతి మానవులు కూడా అదే విధముగా చేయునట్లు వారిని బద్ధులుగా చేసింది అని మోషే స్పష్టము చేశాడు. కాబట్టి, మానవాళి యొక్క ప్రాముఖ్యత మరియు బాధ్యతను గూర్చి మనము ఆలోచించుచుండగా, మన సృష్టితో ఆరంభించుట స్వాభావికముగాను, సహాయకరముగాను ఉంటుంది.

మానవాళి యొక్క సృష్టిని మనము మూడు దశలలో విశదీకరిద్దాము. మొదటిగా, బైబిలులోని సృష్టి కథనములను మనము క్రోడీకరిద్దాము. రెండవదిగా, ఆదాము హవ్వల యొక్క చారిత్రికతను పరిగణిద్దాము. మరియు మూడవదిగా, దేవుని సృష్టములలో వారి యొక్క ఆధిక్యతను చూద్దాము. మొదటిగా బైబిలు కథనములను చూద్దాము.

## బైబిలు కథనములు

ఆదికాండములో రెండు సృష్టి కథనములు ఉన్నాయి. ఒకటి ఆది. 1:1-2:3లో ఉన్నది; మరియు మరొకటి ఆది. 2:4-25లో ఉన్నది. ఈ రెండు కలిసి దేవుడు మనలను ఎందుకు, ఎలా సృష్టించాడు అను విషయమును గూర్చి ఒక సాధారణమైన అవగాహనను మనకు కలిగిస్తాయి.

> ఆదికాండము 1 మరియు 2లో ఉన్న సృష్టి వృత్తాంతములు ఒకదానిని మరొకటి బలపరుస్తు ఒకే సత్యమును గూర్చి మాట్లాడతాయని నా ఆలోచన — అవి దేవుడు చేసిన మొదటి మానవ సంస్కృతిని గూర్చి మాట్లాడతాయి మరియు ఆ సమయములో దానిలో ఇద్దరు మానవులు మాత్రమే ఉండిరి — అది వారి సంస్కృతిని రెండు వేర్వేరు దృష్టికోణములలో పరిశీలిస్తుంది... నిజముగా, 1వ అధ్యాయములో సృష్టి కథనము ఉన్నది, మరియు అది ప్రక్రియ అంతటిని గూర్చి మాట్లాడుతుంది, కాని ఆదికాండము 2వ అధ్యాయములో అనగా 2వ అధ్యాయము మొదలుకొని 6వ దినమున మానవాళి యొక్క సృష్టిలోనికి చూచుటకు ఒక కిటికీ ఉన్నది, మరియు అది ఒకరితో మరొకరికి ఉన్న అనుబంధమును గూర్చి మాట్లాడుతుంది. కాబట్టి ఈ రెంటిలో మనము ఒకే చిత్రము యొక్క రెండు వేర్వేరు షూటింగ్లను చూస్తాము, మరియు మనము వాటిని అధ్యయనం చేయువారిగా

> ఉండాలిగాని వాటి మధ్య ఉన్న వ్యత్యాసముల కొరకు వెదకకూడదు, మరియు ఇక్కడ వీటి మధ్య సమర్ధనను మరియు ఉపచారోక్తిని చూస్తామని నా అభిప్రాయం.
>
> — డా. మార్క్ సాసి

ఆది. 1:2లో ఉన్న మొదటి సృష్టి వృత్తాంతములో, సృష్టి వాస్తవముగా "శూన్యముగాను, నిరాకారముగాను" ఉన్నదని మనకు తెలియజేయబడినది. తరువాత, మిగతా అధ్యాయములో, విశ్వమును రూపించుటకు మరియు నింపుటకు దేవుడు ఆరు దినములు వెచ్చించాడని మనకు తెలియజేయబడింది.

మొదటి మూడు దినములలో, దానిలోని భాగములకు రూపునిచ్చుట ద్వారా అది నిరాకారముగా ఉన్నదను విషయమును దేవుడు సరిచేశాడు. మొదటి దినమున, ఆయన చీకటిని వెలుగును వేరుపరచాడు. రెండవ దినమున, ఆయన క్రింది జలములను మీది జలములను వేరుపరచి ఆకాశమును, వాతావరణములను చేశాడు. మూడవ దినమున, ఆయన సముద్రములను ఆరిన నేలను వేరుపరచాడు.

తరువాత మూడు దినములలో, సృష్టి శూన్యముగా ఉన్న విషయముతో ఆయన వ్యవహరించాడు. నాల్గవ దినమున, ఆయన వెలుగును మరియు చీకటిని సూర్యుడు మరియు నక్షత్రములు అను ఆకాశవిశాలములోని జ్యోతులతో నింపాడు. ఐదవ దినమున, ఆయన ఆకాశములో ఎగురు పక్షులను సముద్రములలో నివసించుటకు సముద్ర జీవులను సృష్టించాడు. ఆరవ దినమున, ఆయన ఆరిన నేలను అన్ని రకముల జంతువులతో నింపాడు. మరియు ఆయన తరుపున సృష్టిని పాలించుటకు ఆయన మానవులను సృజించాడు. ఆది. 1:27-28లో ఇలా వ్రాయబడియున్నది:

> దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను. దేవుడు వారిని ఆశీర్వదించెను; ఎట్లనగా "మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని" దేవుడు వారితో చెప్పెను (ఆది. 1:27-28).

బైబిలు కథనములో ఈ సమయమందు, మానవులకు మిగతా సృష్టి అంతటికి మధ్య స్పష్టమైన వ్యత్యాసము చూపబడినది. మానవులు దేవుని స్వరూపమందు సృజించబడ్డారు, మరియు ఇతర సృష్టముల మీద వారికి అధికారము ఇవ్వబడినది. దీనిని గూర్చి మనము తరువాత మరింత లోతుగా చర్చిద్దాము. కాబట్టి ప్రస్తుతానికి, మానవాళి సృష్టిలో *భాగము* మాత్రమే కాదు; అది సృష్టిలో ఉన్నతమైనది అని మాత్రం చెప్పదలచుచున్నాము.

ఆది. 2:4-25లోని రెండవ సృష్టి కథనములో, ఆరవ దినమున దేవుడు చేసిన పనిని గూర్చి, అనగా భూమి మీద జంతువులను మరియు మానవాళిని సృష్టించుటను గూర్చిన వివరములు ఉన్నాయి. ఇక్కడ, భూజంతువులన్ని నేలనుండి నిర్మించబడినవని వ్రాయబడియున్నది. మరియు మొదటి మానవుడైన ఆదామును కూడా నేల మంటిలో నుండి, ఇంచుమించు ఇంతకు ముందు

విధముగానే దేవుడు సృజించాడు. కాని, కేవలం ఆదాము మాత్రమే దేవుడు జీవాయువును ఊదగా జీవాత్మ అయ్యాడను విషయము ఆసక్తికరముగా ఉన్నది.

తరువాత, ఆదాము కొరకు సాటియైన సహాయమును — అనగా దేవుడు అతనికి పురమాయించిన పనులను పూర్తి చేయుటలో సహాయపడు ఒక సహకారిని — వెదకుట కొరకు జంతువులు అతని ముందుకు తీసుకొని రాబడినవి. ఈ ప్రకియలో, అతడు జంతువులకు పేర్లు పెట్టి, వాటి మీద తనకున్న అధికారమును కనుపరచాడు. వాటిలో ఏది కూడా అతనికి సాటియైన సహాయము కాలేదు అను విషయము ఆశ్చర్యమును కలిగించదు.

కాబట్టి, ఆదాముకు సాటియైన సహాయమును అనుగ్రహించుటకు, ఆదామునకు భార్యగా ఉండుటకు దేవుడు మొదటి స్త్రీయైన హవ్వను సృజించాడు. అయితే ఆమెను నేల మంటి నుండి సృష్టించుటకు బదులుగా, దేవుడు ఆదాము ప్రక్కటెముకలో నుండి ఆమెను సృష్టించాడు. ఇది దేవుడు సృజించిన జీవులన్నిటిలో హవ్వను ప్రత్యేకమైనదిగా చేసింది. ఆది. 2:23లో ఆదాము సెలవిచ్చినట్లు:

> ఇది నరునిలోనుండి తీయబడెను గనుక నారి అనబడును (ఆది. 2:23)

ఇక్కడ పేరు పెట్టు ప్రక్రియ అతని భార్య మీద కూడా ఆదాము యొక్క అధికారమును కనుపరచింది. అయితే అతడు ఆమెకు ఇచ్చిన పేరు — హెబ్రీ భాషలో *ఇష్షాహ్,* దీనిని మనము "స్త్రీ" అని అనువదిస్తాము — స్వయంగా ఆదాము పేరు వలె వినిపించింది — *ఇష్,* ఇది "పురుషుడు" అని అనువదించబడుతుంది.

వివాహ విషయములో హవ్వ ఆదాము అధికారములో ఉన్నప్పటికీ, దేవుడు అప్పగించిన బాధ్యతల విషయములో మాత్రం వారు సమానులుగా ఉన్నారని ఈ పేర్ల యొక్క సమానత తెలియజేస్తుంది. ఇరువురు దేవుని స్వరూపమందు సృజించబడ్డారు. ఇరువురు భూమిని నింపి, లోపరచుకొనవలసియుండినది. మరియు దేవుని పక్షమున సృష్టిని పాలించుటకు ఇరువురికి అధికారము ఇవ్వబడినది.

మానవాళి యొక్క సృష్టిని గూర్చిన ఈ బైబిలు కథనములను మనస్సులో ఉంచుకొని, ఆదాము హవ్వల యొక్క చారిత్రికత లేక చారిత్రిక ప్రామాణికతను చూద్దాము.

## చారిత్రికత

ఈ మధ్య సంవత్సరాలలో, అనేకమంది వేదాంతవేత్తలు మానవ సృష్టిని గూర్చిన బైబిలు కథనములను వాస్తవిక చరిత్రగా పరిగణించకుండా, అలంకారములుగాను దృష్టాంతములుగాను పరిగణించుట ఆరంభించారు. కాని లేఖనము ఇందుకు చాలా భిన్నముగానున్న దృష్టికోణాన్ని బోధిస్తుంది. బైబిలులోని అనేక లేఖనభాగముల ప్రకారం, ఆదాము హవ్వలు నిజమైన మనుష్యులు. వారు సృష్టించబడిన సమయములో, ఈ గోళములో వారు మాత్రమే నివసించారు. అయితే వారు నిజమైన సంతానమును కన్నారు, వారు ఫలించి నేడు మనము చూచుచున్నట్లు మానవ జాతిగా ఎదిగారు.

> అవును, ఆదాము హవ్వలు చారిత్రికమైన ప్రజలు. ఈ విధముగానే బైబిలు దీనిని గూర్చి నివేదించింది, మరియు బైబిలు దేవుని ద్వారా ప్రేరేపించబడింది కాబట్టి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> మనము దానిని నమ్ముతాము. ఈ లోకమును మరియు చరిత్రను మనము అర్థము చేసుకొనుచుండగా, మనము పురావస్తుశాస్త్రమును, చారిత్రిక ప్రతులను, మరియు పరంపరల ద్వారా మనము పొందుకున్న అన్ని రకముల కథనములను మనము ఉపయోగించవచ్చు, కాని బైబిలు మనకు బోధించిన విషయములను మనము నమ్ముచున్నాము కాబట్టి ఆదాము హవ్వలు చారిత్రిక మనుష్యులు అని దాని ఆధారంగా మనము సంపూర్ణముగా రుజువును పొందుతున్నాము.
>
> — రెవ. జియోజున్ ఫెంగ్, అనువాదము

ఆదాము హవ్వల చారిత్రికతను చూపుటకు, బైబిలు ఇచ్చు సాక్ష్యములోని మూడు తంతువులను చూద్దాము. మొదటిగా ఆదికాండము గ్రంథము యొక్క విశాలమైన నేపథ్యమును మనము పరిగణిద్దాము. రెండవదిగా, ఆదికాండము మినహా ఇతర పాత నిబంధన పుస్తకములను పరీక్షిద్దాము. మరియు మూడవదిగా, క్రొత్త నిబంధనను మనము చూద్దాము. ఆదికాండము యొక్క విశాలమైన నేపథ్యముతో ఆరంభిద్దాము.

### ఆదికాండము

ఆదికాండము 2-4లో ఆదాము మరియు అతని కుటుంబమును గూర్చి ఇవ్వబడిన నివేదిక వాస్తవిక చరిత్రను వర్ణించు కథనమును ప్రత్యక్షంగా ఇస్తుంది. కొన్ని సాహిత్య రకములు పద్యభాగము మరియు దృష్టాంతముల వలె రూపకముగాను ఉపమానములుగాను ఉంటాయి. మిగిలినవి చారిత్రిక కథనముల వలె చాలా సూటిగా ఉంటాయి. ఆదికాండము గ్రంథము చాలా వరకు నిస్సందేహముగా చారిత్రికముగాను కథన రూపములోను ఉన్నది, ఉదాహరణకు 11-37 అధ్యాయములలోని ఆదిమ పితరుల చరిత్రలు, మరియు 37-50 అధ్యాయములలోని యోసేపు వంటి తరువాతి పితరుల చరిత్రలు. ఆదికాండము 2-4లో ఉన్న సాహిత్యము ఈ భాగములతో సన్నిహిత సంబంధము కలిగినదిగా ఉన్నది. వాస్తవానికి, గ్రంథమంతటిలోని చారిత్రిక కథనములను పరిచయం చేయు అదే సాహిత్య నిర్మాణముతో ఆదికాండము 2వ అధ్యాయము కూడా పరిచయం చేయబడింది. ఆది. 2:4లో మోషే వ్రాసిన నియమ సంబంధమైన మాటలను వినండి:

> భూమ్యాకాశములు సృజించబడినప్పుడు వాటి వాటి ఉత్పత్తి క్రమము ఇదే (ఆది. 2:4).

"క్రమము ఇదే" — హెబ్రీ భాషలో *ఎల్లెహ తొలెదొత్* — అను మాటను "తరములు ఇవి" అని అక్షరార్థముగా అనువదించవచ్చు. ఇదే వాక్యము ఆదికాండము అంతటిలోని మానవ తరముల యొక్క కథనములను మరియు పట్టికలను పరిచయం చేస్తుంది. ఇది 5:1లో ఆదాము వారసులను; 6:9లో నోవహు, 11:10లో షేము, 11:27లో తెరహు, 25:12లో ఇష్మాయేలు, 25:19లో ఇస్సాకు, 36:1, 9లో ఏశావు; మరియు 37:2లో యాకోబు వారసులను పరిచయం చేస్తుంది.

అంతేగాక, ఆదాము జీవితమునకు సంబంధించిన జీవిత చరిత్ర వివరములను కూడా ఆదికాండము అందిస్తుంది. ఉదాహరణకు, హవ్వ గర్భమును ధరించింది అని మనకు తెలుపబడింది,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మరియు ఆమె కనిన ముగ్గురు పిల్లల పేర్లు ఇవ్వబడినవి: కయీను, హేబెలు మరియు షేతు. షేతు జన్మించినప్పుడు ఆదాము వయస్సు 130 సంవత్సరాలు అని, మరియు 930 సంవత్సరముల వయస్సులో అతడు మరణించాడని చెబుతు, ఆదాము యొక్క ఆయుష్కాలము కూడా మనకు తెలియజేయబడింది. ఈ ఆయుష్కాలము నేడు మానవుల ఆయుష్కాలము కంటే చాలా ఎక్కువైయున్నది, అయినను అది ఒక చారిత్రిక సమాచారముగా ఇవ్వబడినది.

కాబట్టి, ఈ అధ్యాయముల యొక్క కథన రూప సాహిత్య నిర్మాణము, వాటిని పరిచయం చేయు తరముల నియమము, మరియు ఆదాము జీవితమును గూర్చి ఇవ్వబడిన వివరముల వెలుగులో, ఆదికాండము 2-4 అధ్యాయములలో ఒక చరిత్రగా చదవాలని మోషే కోరినట్లు మనము నిశ్చయతను పొందవచ్చు. మరొక మాటలో, ఆదాము హవ్వలు నిజమైన చారిత్రిక ప్రజలు అని అతని శ్రోతలు నమ్మాలని అతడు కోరాడు.

ఆదికాండములో ఆదాము హవ్వల యొక్క చారిత్రికతను మనము చూశాము కాబట్టి, పాత నిబంధనలోని ఇతర పుస్తకములను ఇప్పుడు చూద్దాము.

## పాత నిబంధన

పాత నిబంధనలో ఇంకా ఎక్కడా కూడా హవ్వ పేరు ప్రస్తావించబడలేదు. కాని ఆదాము రెండు చోట్ల ప్రస్తావించబడ్డాడు. మరియు ఈ రెండు చోట్ల, అతడు చారిత్రిక వ్యక్తిగా కనుపరచబడ్డాడు. 1 దిన. 1:1లో ఆరంభమగు వంశావళి అతనిని షేతు యొక్క చారిత్రిక తండ్రిగా ప్రస్తావిస్తుంది. ఈ వంశావళి ఆదాము మొదలుకొని క్రీ.పూ. ఆరవ శతాబ్దము చివరిలో బబులోను చెరలో నుండి ఇశ్రాయేలు మరియు యూదా దేశములు తిరిగివచ్చిన కాలము వరకు ఉన్న తరములను ప్రస్తావిస్తుంది. తిరిగివచ్చిన ఇశ్రాయేలు ప్రజలకు ఖచ్చితమైన, చారిత్రికమైన వంశావళి అవసరమైయుండినది, ఎందుకంటే వాగ్దాన దేశములో సరియైన పాత్రలను మరియు స్వాస్థ్యములను స్థిరపరచుటలో అది వారికి సహాయము చేసింది. ఒక కట్టుకథ మీద ఆధారపడియుండిన వంశావళి ఈ ఉద్దేశ్యమును సాధించేదికాదు, మరియు దినవృత్తాంతముల వాస్తవిక శ్రోతలకు ప్రోత్సాహకరముగా ఉండేది కాదు.

ఆదామును గూర్చిన మరొక ప్రస్తావన హోషేయ గ్రంథములో కనిపిస్తుంది. ఈ వచనము ఇశ్రాయేలులోని చారిత్రిక ప్రజల యొక్క పాపములను ఆదాము పాపముతో పోల్చుతుంది. హోషేయ 6:7లో వ్రాయబడిన మాటలను వినండి:

> ఆదాము నిబంధన మీరినట్లు వారు నాయెడల విశ్వాసఘాతకులై నా నిబంధనను మీరియున్నారు (హోషేయ 6:7).

ఇది యెహోషువ 3:16లో ప్రస్తావించబడిన ఆదాము అను పట్టణమునకు సంబోధనగా ఉన్నదని కొందరు వ్యాఖ్యానకర్తలు నమ్ముతారు. అయితే యెహోషువ గ్రంథములో అట్టి పాపము చేయు పట్టణము గూర్చిన ప్రస్తావన లేదు. కాబట్టి, హోషేయ గ్రంథములో ఈ పదము ఒక ఉదాహరణగా ఉపయోగించబడుట అంత అర్థవంతముగా ఉండదు — ముఖ్యముగా మన మొదటి తండ్రి యొక్క పాపము అంత సుపరిచితమైనదిగా ఉండి మానవాళి కొరకు అట్టి భయంకరమైన పరిణామాలను తెచ్చినప్పుడు. ఈ పోలిక అర్థవంతముగా ఉండుటకు ఆదాము ఒక చారిత్రిక వ్యక్తిగా ఉండవలసిన అవసరము లేదు అని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మరి కొందరు సూచిస్తారు. కాని మనము క్రొత్త నిబంధనలో చూడబోవుచున్నట్లు, ఆదాముతో చేయబడిన నిబంధన చారిత్రికమైనది అయితేనే ప్రాముఖ్యత కలిగియుంటుంది.

ఆదాము హవ్వల చారిత్రికతను ఆదికాండములో మరియు పాత నిబంధనలోని ఇతర భాగములలో ఇప్పటి వరకు మనము చూశాము కాబట్టి, ఇప్పుడు మన దృష్టిని క్రొత్త నిబంధన వైపుకు మళ్లించుదాము.

## క్రొత్త నిబంధన

క్రొత్త నిబంధన ఆదామును గూర్చి పలు సార్లు మాట్లాడుతుంది, మరియు క్రొత్త నిబంధన రచయితలు తరచుగా అతని చరిత్రకు గొప్ప వేదాంతశాస్త్ర ప్రాముఖ్యతను జతపరచారు. ఉదాహరణకు, రోమా. 5:12-21లో, మానవులు మరణించటకు ఆదాము పాపము కారణమని పౌలు సెలవిచ్చాడు. అంతేగాక, ఆదాము వలన మనము అనుభవించుచున్న శాపము నుండి యేసు తనకు నమ్మకమైన ప్రజలను రక్షిస్తాడని అతడు బోధించాడు. 1 కొరింథీ. 15:22, 45లో కూడా ఇలాంటి కథనములనే మనము చూస్తాము. కాబట్టి, ఒకవేళ ఆదాము చారిత్రిక వ్యక్తి కాకపోతే, యేసు దేని నుండి రక్షిస్తాడు? దేవునికి విరోధముగా పాపము చేయుటకు చారిత్రిక ఆదాము అసలు లేకపోతే, చారిత్రిక యేసు మన కొరకు సిలువలో మరణించవలసిన అవసరం ఉండేదికాదు.

1 తిమోతి 2:13, 14లో ఆదాము హవ్వ కంటే ముందు సృజించబడ్డాడని, మరియు హవ్వ ఆదాము కంటే ముందు పాపము చేసింది అని తెలియజేయుట ద్వారా పౌలు ఆదాము యొక్క చారిత్రికతను కూడా నిర్ధారించాడు. అదే విధముగా, హనోకు ఆదాము తరువాత ఏడవ తరమువాడని తెలియపరచుట ద్వారా యూదా 14 ఆదాము వంశావళులను ఆధారయోగ్యమైనవిగా చేస్తుంది. మరియు వాస్తవానికి, ఆదాము నిజమైన చారిత్రిక వ్యక్తి కాదు అని సూచించు ఒక స్థలము కూడా పాత మరియు క్రొత్త నిబంధనలలో లేదు.

> ఆదాము హవ్వల యొక్క చారిత్రికతను తిరస్కరించుట యేసు క్రీస్తు చేయుటకు వచ్చిన కార్యములను గూర్చి మనము కలిగియున్న నమ్మకముల మీద బలమైన ప్రభావములను చూపుతుంది అని నా ఆలోచన. కాబట్టి, ఆదాము హవ్వలు కేవలం కట్టుకథలు — లేక కల్పనా కథ అయితే అనగా నిజమైన చారిత్రిక ఆదాము హవ్వలు లేకపోతే — దేవుడు వచ్చి ఒక కల్పనా కథ కొరకు మరణించుట మూర్ఖత్వమవుతుంది, మరియు, దీని ద్వారా మనము యేసు క్రీస్తు యొక్క చారిత్రికతను కూడా తక్కువ చేస్తాము అని నా ఆలోచన, ఎందుకంటే, ఉదాహరణకు మీరు అపొస్తలుడైన పౌలు యొక్క రచనలను చదువినట్లయితే, ఆదాము వలన అందరు మరణించారు, కాని నూతన ఆదాము అయిన యేసు జీవమునిచ్చాడను దృష్టాంతమును ఉపయోగించుట మనము చూస్తాము. కాబట్టి, ఆదాము అసలు ఉనికిలో లేనివాడైతే, నేను నూతన ఆదామును ఎలా నమ్మగలను?
>
> — రెవ. ఉయాని సిండో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

బైబిలు కథనములను క్రోడీకరించుట ద్వారా మరియు ఆదాము హవ్వల యొక్క చారిత్రికతను సమర్థించుట ద్వారా మానవాళి యొక్క సృష్టిని ఇప్పటి వరకు మనము చూశాము కాబట్టి, ఇప్పుడు మానవాళి యొక్క ఆధిక్యతను చూద్దాము.

## ఆధిక్యత

మనము ఇంతకు ముందు ప్రస్తావించినట్లు, దేవుడు చేసిన ఇతర భూలోక జీవుల మీద ఆధిక్యత కలిగియుండుటకు ఆదాము హవ్వలు సృజించబడినట్లు బైబిలు స్పష్టముగా బోధిస్తుంది. ఆది. 1:27లో మానవుల సృష్టి ఆరవ దినమున భూజంతువుల సృష్టికి వేరుగా, సృష్టి యొక్క ముగింపులో జరిగింది అను సత్యములో దీనికి సూచనలు కనిపిస్తాయి. మరియు వాస్తవానికి, ఆది. 1:31లో మానవాళి యొక్క సృష్టి తరువాతే, కథనము సృష్టిని “మంచిది” అని మాత్రమే పిలువక “చాలా మంచిది” అని పిలుస్తుంది. ఆది. 2:7లో కేవలం ఆదాముకు మాత్రమే దేవుడు జీవవాయువును ఊదాడని విశేషముగా వ్రాయబడియుండుటలో కూడా మానవాళి ఆధిక్యత యొక్క సూచనలను మనము చూస్తాము.

అయితే మిగిలిన సృష్టి అంతటి మీద ఆదాము హవ్వల ఆధిక్యతకు నిజమైన రుజువు దేవుడు వారిని *తన స్వరూపమందు* రూపించాడు మరియు తన తరుపున సృష్టి అంతటిని పాలించుటకు నియమించాడు అను సత్యములో కనిపిస్తుంది. ఆది. 1:27-28ని మరొకసారి వినండి:

> దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను. దేవుడు వారిని ఆశీర్వదించెను; ఎట్లనగా “మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని” దేవుడు వారితో చెప్పెను (ఆది. 1:27-28).

ఆది. 9:2 మరియు కీర్తనలు 8:6-8 వంటి చోట్ల కూడా ఇదే ఆలోచన తెలియజేయబడింది.

ఇతర సృష్టములు చేయలేని విధముగా ఆయన మహిమను మరియు ఆయన గుణములను ప్రతిబింబించుటకు దేవుడు మానవాళిని సృజించాడు. దేవుని స్వరూపము అను అంశమును తరువాత పాఠంలో మనము మరింత వివరంగా చూద్దాము. అయితే ప్రస్తుతానికి, దేవుని స్వరూపమందు ఉండుట అంటే దేవుని చిత్రమును పోలియుండుటతో సమానమని చెప్పుట మాత్రం సరిపోతుంది. పురాతన పశ్చిమ ఆసియాలో, రాజు యొక్క దయ మరియు గొప్పతనమును రాజ్యములోని పౌరులకు జ్ఞాపకము చేయుటకు రాజ్యమంతటిలో రాజులు తమ స్వరూపమందున్న విగ్రహములను నిలబెట్టేవారు. అదే విధముగా, మానవులు దేవుని స్వరూపములైయున్నారు. మన ఉనికి స్వయంగా దేవుని శక్తిని మరియు మంచితనమును కనుపరుస్తుంది. ఏ ఇతర భూలోక సృష్టము దేవుని స్వరూపమందు లేదు గనుక, ఏ ఇతర సృష్టము కూడా ఇంత ఘనతను లేక ఇంత గౌరవమును కలిగిలేవు.

అంతేగాక, తాను చేసిన ఇతర సృష్టములన్నిటిని పరిపాలించమని దేవుడు మన మొదటి తల్లిదండ్రులను నియమించాడు. కాబట్టి, మానవాళి కేవలం స్వాభావికముగా మాత్రమే ఆధిక్యత కలిగినదిగా లేదు; మనకు ఉన్నతమైన పాత్ర కూడా ఇవ్వబడినది. భూమి మీద దేవుని పరిపాలనను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నిర్వహించుట మన బాధ్యత అయ్యున్నది. ఆయన సృష్టిని నడిపించు హక్కు దేవుడు మనకు ఇచ్చాడుగాని ఏ భూజంతువులకు కూడా ఇవ్వలేదు. మరియు ఈ ఆలోచన యొక్క నిర్ధారణను ఆది. 2:20లో మనము చూస్తాము, అక్కడ ఆదాము భూజంతువులకు పేర్లు పెట్టుట ద్వారా ఆదాము వాటి మీద అధికారమును కనుపరచాడు, మరియు అతనికి ఇవ్వబడిన పనిని నెరవేర్చుటలో ఏ జంతువు అతనికి సాటి అయిన సహాయముగా ఉండులేకపోయింది.

తరువాత, ప్రస్తుతము మనలను దేవదూతలతో సరిసమానముగాను, భవిష్యత్తులో దేవదూతల కంటే ఉన్నతముగాను మనలను ఉంచుట ద్వారా లేఖనము మానవాళి యొక్క ఆధిక్యతను నిర్ధారిస్తుంది. కీర్తనలు 8:5లో మనము చదువునట్లు:

> దేవునికంటె వానిని కొంచెము తక్కువవానిగా చేసియున్నావు. మహిమా ప్రభావములతో వానికి కిరీటము ధరింపజేసియున్నావు (కీర్తనలు 8:5).

> 8వ కీర్తనలోని ఒక గొప్పతనము ఏమిటంటే, అది ఆది. 1:26-28లో ఉన్న విషయములను ప్రతిధ్వనిస్తుంది. ఒక వైపున, దేవుడు ఎంత గొప్పవాడో, విశ్వము ఎంత విశాలమైనదో చెప్పు అనేక విషయములు బైబిలులో ఉన్నాయి, మరియు విశ్వము గొప్పది అని తెలుపు వచనములు కూడా ఉన్నాయి; విశ్వముతో పోల్చితే నీవు చాలా చిన్నవాడవు. అయితే, ఆయన స్వరూపమందు సృజించబడిన వారిగా దేవుని లోకములో, నిజముగా దేవుని విశ్వములో మానవులకు విశేషమైన స్థానమును ఇచ్చుట ద్వారా, ఆదికాండము 1:26 మరియు 28, కీర్తనలు 8 రెండు మానవుల యొక్క ప్రత్యేకతను తెలియజేస్తాయి. ఇప్పుడు, "ఆయన స్వరూపమందు చేయబడిన" అనునటువంటి భాష 8వ కీర్తనలో లేనప్పటికీ, "దేవుని కంటే కొంచెము తక్కువగా చేయబడుట" "మహిమ ప్రభావములతో కిరీటము ధరింపజేయుట," వంటి భాషను మనము చూస్తాము, మరియు మానవులకు సృష్టి మీద అధికారము ఇవ్వబడినది అను భాషను పునరావృతం చేస్తుంది, మరియు సృష్టి మీద మంచి ఉగ్రాణాధిపతులుగా ఆధిపత్యమును కలిగియుండుటయే 8వ కీర్తనలో పునరావృతమవుతుంది. కాబట్టి, దేవుడు మనలను సృజించినప్పుడు ఆయన మనలను గొప్ప ప్రాముఖ్యతతోను, ఉద్దేశ్యముతోను సృజించాడు అని చూచుటలో 8వ కీర్తన మనకు సహాయం చేస్తుంది.
>
> — విన్సెంట్ బకొటే, Ph.D.

దురదృష్టవశాత్తు, నేడు చాలా మంది మానవులకు మరియు జంతువులకు మధ్య ఉన్న వ్యత్యాసమును నాశనము చేయుటకు ప్రయత్నిస్తున్నారు. ఉదాహరణకు, మానవ జాతి పరిణామ సిద్ధాంతము ప్రకారం అనుకోకుండా ఆవిర్భవించింది అని చాలా మంది నమ్ముతారు. వారి ఆలోచన ప్రకారం, మానవులకు మరియు జంతువులకు మధ్య ఉన్న వ్యత్యాసము ప్రాధమికముగా చారిత్రికమైనది, మరియు కొన్ని డిఎన్ఏకు సంబంధించిన విషయముల ద్వారా వివరించబడుతుంది. ఈ అభిప్రాయము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

కూడా మానవులు జంతువుల కంటే మానసికముగా ఆధిక్యత కలిగినవారిగా ఉన్నారు అను ఆలోచనను గుర్తించుచున్నప్పటికీ, దేవుని స్వరూపములుగా మనము కలిగియున్న గౌరవమును ఇది తిరస్కరిస్తుంది, మరియు సృష్టి యొక్క నిజమైన పాలకులుగా మన అధికారమును చిన్నబుచ్చుతుంది.

ఇవాంజెలికల్ క్రైస్తవులు ఈ ఆరోపణలకు అనేక విధాలుగా స్పందించారు. వర్ణమాలకు ఒక వైపున, దేవుడు లోకము యొక్క సృష్టిని ఆరు సౌర దినములలో చేశాడని మనలో కొందరు నమ్ముతారు. మరియు ఆదాము హవ్వలు కేవలం ఆరు వేల సంవత్సరముల క్రితం మాత్రమే సృజించబడ్డారని చాలామంది నమ్ముతారు. వర్ణమాలకు మరొక వైపున, సృష్టి ప్రక్రియ పూర్తి అగుటకు చాలా కాలము పట్టింది అని, ఆదాము హవ్వలు కొన్ని పదుల వేల సంవత్సరముల క్రితం సృజించబడ్డారని మనలో ఇంకొందరు నమ్ముతారు. కాని, ఏది ఏమైనప్పటికీ, మానవ జాతి గౌరవములోను మరియు అధికారములోను మిగిలిన సృష్టి అంతటి కంటే ఆధిక్యత కలిగినదిగా సృజించబడినదని మనమంతా అంగీకరించాలి.

ఇప్పటి వరకు, ఆరంభములో మానవ జాతిని గూర్చిన మన అధ్యయనము మన మొదటి తల్లితండ్రుల యొక్క సృష్టి మీద దృష్టిపెట్టింది. ఇప్పుడు మన అస్తిత్వము యొక్క కూర్పును చూద్దాము.

## కూర్పు

మన “కూర్పు”ను గూర్చి మనము మాట్లాడునప్పుడు, మానవుని శరీరములోని భాగములు చేయబడిన పదార్థమును గూర్చి మనము మనము మాట్లడుచున్నాము. మనలోని భాగములను వర్ణించుటకు లేఖనము పలు రకముల భాషలను ఉపయోగిస్తుంది. అది మన శరీరము, మాంసము, హృదయములు, మనస్సులు, ఆత్మలు, ప్రాణములు, మరియు అనేక ఇతర విషయములను గూర్చి మాట్లాడుతుంది. అయితే ఈ అంగములన్నిటిని రెండు విషయములలో క్రోడీకరించవచ్చని శతాబ్దములుగా అనేకమంది వేదాంతవేత్తలు అంగీకరించారు: భౌతిక భాగము, దీనిని సాధారణంగా “శరీరము” అని పిలుస్తాము; మరియు అభౌతిక భాగము, దీనిని “ఆత్మ” లేక “ప్రాణం” అని పిలుస్తాము.

మానవులలో భౌతిక శరీరము మరియు అభౌతిక ప్రాణం ఉన్నాయని, మరియు ఈ భాగములు ఒక వ్యక్తిలో ఐక్యపరచబడతాయని ఎక్కువ శాతం ఇవాంజెలికల్ వేదాంతవేత్తలు అంగీకరిస్తారు. అయితే ఈ బిందువులను గూర్చి లేఖన బోధ సంక్లిష్టమైనదిగా ఉన్నాది, ఎందుకంటే అది దీనిని వర్ణించుటకు, ముఖ్యముగా అభౌతిక ప్రాణములను వర్ణించుటకు విభిన్నమైన పదములను ఉపయోగిస్తుంది. అయినను, లేఖనము మన మానవ స్వభావమును భౌతిక మరియు అభౌతిక అను పదముల ద్వారా క్రోడీకరించినప్పుడు, అది తరచుగా మన భౌతిక భాగము కొరకు ఒకే పదమును ఉపయోగిస్తుంది, మరియు మన అభౌతిక భాగము కొరకు కూడా ఒకే పదమును ఉపయోగిస్తుంది. ఉదాహరణకు, 2 కొరింథీ. 7:1లో పౌలు ఇలా వ్రాశాడు:

> ప్రియులారా, మనకు ఈ వాగ్దానములు ఉన్నవి గనుక దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తిచేసికొనుచు, శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి మనలను పవిత్రులనుగా చేసికొందము (2 కొరింథీ. 7:1).

ఈ వచనములో, మన మానవ స్వభావము రెండు భాగములుగా క్రోడీకరించబడవచ్చని పౌలు సూచించాడు: భౌతిక శరీరము మరియు అభౌతిక ఆత్మ. మరియు ఇలాంటి నిర్మాణమునే మనము లేఖనమంతటిలో చూస్తాము: రోమా. 8:10; 1 కొరింథీ. 7:34; కొలస్సీ. 2:5; యాకోబు 2:26; మరియు 1 పేతురు 4:6.

> మానవులలో శరీరము అని పిలువబడు భౌతిక భాగము మరియు ప్రాణం, ఆత్మ, హృదయం, లేక ఇతర పదములతో పిలువబడు అభౌతిక భాగము ఉన్నదని బైబిలు బోధిస్తుంది. మరియు మానవ స్వభావములోని ఈ రెండు భాగములు ప్రాముఖ్యమైనవే మరియు సృష్టిలో మన ఆరంభ స్వభావములో భాగమైయున్నవి మరియు పునరుత్థానములో కూడా ఇవి మన స్వభావములో భాగమైయుంటాయి, తద్వారా తుదకు మనము కేవలం ప్రాణముగానో లేక ఆత్మగానో మాత్రమే మిగిలిపోము. తుదకు శరీరము పునరుత్థానము చెందుతుంది. కాబట్టి, ఈ రెండు మానవ స్వభావములో భాగములైయున్నవి మరియు వర్తమాన కాలము కొరకు, భవిష్యత్ కాలము కొరకు ప్రాముఖ్యతను కలిగియున్నవి.
>
> — డా. జాన్ హమ్మెట్ట్

ఈ అవగాహనల కోవలోనే, మానవుల కూర్పును గూర్చిన మన చర్చ రెండు భాగములుగా విభజించబడుతుంది. మొదటిగా, ప్రతి మానవునికి ఒక భౌతిక శరీరము ఉన్నదని మనము చూద్దాము. మరియు రెండవదిగా, మనలో అభౌతిక ప్రాణము కూడా ఉన్నదను సత్యమును మనము చూద్దాము. మొదటిగా మన భౌతిక శరీరమును చూద్దాము.

## భౌతిక శరీరము

మన మానవ స్వభావము యొక్క భౌతిక లేక వస్తుపరమైన కోణములను గూర్చి మాట్లాడుటకు లేఖనము అనేక పదములను ఉపయోగిస్తుంది. అయితే మానవులు ఒక వాస్తవమైన, భౌతిక పదార్థము ద్వారా చేయబడిన విషయమును తెలుపుటకు చాలా తరచుగా “దేహము లేక శరీరము” అను పదమును ఉపయోగిస్తుంది.

మత్తయి 10:28లో మన మానవ స్వభావమును గూర్చి యేసు సెలవిచ్చినట్లు:

> మరియు ఆత్మను చంపనేరక దేహమునే చంపువారికి భయపడకుడి గాని, ఆత్మను దేహమును కూడ నరకములో నశింపజేయగలవానికి మిక్కిలి భయపడుడి (మత్తయి 10:28)



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ వచనములో, మన ప్రాణము, లేక అభౌతిక గుణముల నుండి వ్యత్యాసము చూపునట్లు మన భౌతిక గుణములను గూర్చి సంభోదించుటకు యేసు దేహము అను పదమును ఉపయోగించాడు.

“దేహము” అను పదమును ఉపయోగించుటతో పాటుగా, కొలస్సీ. 1:24 వంటి చోట్ల “మాంసము”; 1 కొరింథీ. 15:50 మరియు హెబ్రీ. 2:14 వంటి చోట్ల “మాంసము మరియు రక్తము”; మరియు ఆది. 2:23లో “మాంసము మరియు యెముక” వంటి పదములను మన భౌతిక గుణములను వర్ణించుటకు బైబిలు ఉపయోగిస్తుంది. మరియు ద్వితీ. 6:5, మరియు మార్కు 12:30లో ఉపయోగించబడిన “బలము” అను పదము మన భౌతిక సామర్థ్యతలను సూచిస్తుంది.

స్పష్టముగా, శరీరములో అనేక భిన్నమైన భాగములు ఉన్నాయి. కొన్నిసార్లు, శరీరము కొన్ని భాగముల కలయికగా, రోమా. 7:23లో వలె “అవయువములు” అని సంభోదించబడినది. అయితే బైబిలు చేతులు, హస్తములు, పాదములు, కన్నులు మొదలగు అనేక భాగములను స్వతంత్రముగా కూడా గుర్తిస్తుంది. లేఖనము ప్రస్తావించు శరీరములోని భాగములన్నిటి యొక్క సుదీర్ఘమైన ఒక పట్టికను మనము సిద్ధపరచవచ్చుగాని, దాని వలన అంత ప్రయోజనమేమి కలుగదు. లేఖనమును అనుసరించి, ఈ భాగములన్ని మన భౌతిక దేహములో భాగములుగా ఉన్నాయని గుర్తించుట ద్వారా వేదాంతవేత్తలు సంతృప్తిని పొందారు.

ఇప్పుడు, మన భౌతిక శరీరములు కేవలం తాత్కాలికమైనవి మాత్రమే కావని గుర్తించుట చాలా ప్రాముఖ్యమైనదిగా ఉన్నది; అవి మన ఉనికికి కావలసిన ప్రాముఖ్యమైన అంగములు, మరియు మన మానవ స్వభావములో ముఖ్యమైన భాగములుగా ఉన్నాయి. మన దేహములు మనము గర్భములో పడినప్పుడు ఆరంభమై, మన భూలోక జీవిత కాలమంతా మనతో ఉంటాయి. మరియు మనము మరణమునొందినప్పుడు మన భౌతిక దేహములు అభౌతిక ప్రాణముల నుండి వేరు చేయబడినప్పటికీ, అవి మనలో భాగములుగా ఉంటాయి. ఇందు మూలముగానే లేఖనము చాలాసార్లు మరణించిన వారిని గూర్చి సమాధులలో ఉన్నట్లు మాట్లాడుతుంది, మరియు మృత దేహములను వారు సజీవులుగా ఉన్నప్పుడు గుర్తించిన విధముగానే గుర్తిస్తుంది. దీనిని మనము 2 దిన. 24:15, 16లో దావీదు నగరమందు పాతిపెట్టబడినట్లు తెలుపబడిన యెహోయాదా విషయములో చూస్తాము. అపొ. 13:36, దావీదు తన పితరులతో పాతిపెట్టబడెను అని పేతురు బోధించాడు. యోహాను 11:17లో యేసు స్నేహితుడైన లాజరు కూడా వ్యక్తిగతముగా సమాధిలో ఉన్నట్లు తెలియజేయబడింది. యేసు పునరుత్థానమును చెందుటకు ముందు స్వయంగా సమాధిలో పెట్టబడ్డాడని అపొ. 13:29, 30 తెలియజేస్తాయి.

అంతేగాక, యుగసమాప్తిలో జరుగు ప్రజలందరి పునరుత్థానములో, ఇప్పటి వరకు మరణించిన ప్రతి వ్యక్తి యొక్క శరీరము దేవుని తీర్పును ఎదుర్కొనుటకు లేపబడుతుంది. ఆ సమయమందు, మన ప్రాణములు మరియు దేహములు తిరిగి ఐక్యపరచబడతాయి, మరియు అవి ఇక ఎన్నడు వేరుపరచబడవు. నూతన ఆకాశములు మరియు నూతన భూమిలో విమోచించబడినవారు నూతన జీవితమును పొందుకుంటారు. అయితే దుష్టులు నిత్య శిక్షను మరియు నిత్య శరీర హింసను ఎదుర్కొంటారు. యోహాను 5:26లో యేసు పలికిన మాటలను వినండి:

> ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలో నున్నవారందరు
> [మనుష్య కుమారుని] శబ్దము విని మేలు చేసినవారు జీవపునరుత్థానమునకును,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> **కీడుచేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటకి వచ్చెదరు (యోహాను 5:28-29).**

మన భౌతిక దేహములను గూర్చిన ఈ అవగాహనను మనస్సులో ఉంచుకొని, మన కూర్పులోని రెండవ భాగమును మనము చూద్దాము: మన అభౌతిక ప్రాణము.

## అభౌతిక ప్రాణము

దేహము వలెనె, మన మానవ స్వభావము యొక్క అభౌతిక విషయముల కొరకు కూడా లేఖనము అనేక పదములను ఉపయోగిస్తుంది. అత్యంత సాధారణంగా ఉపయోగించు పదము "ప్రాణం," మరియు ఇది హెబ్రీ పదమైన *నెఫేష్* లేక గ్రీకు పదమైన *సుఖే*కు అనువాదముగా ఉన్నది. ఈ పదములు సాధారణంగా మానవుల యొక్క అభౌతిక స్వభావము అంతటిని సూచిస్తాయి, కాని కొన్ని సార్లు ఇవి భౌతిక శరీరముతో సహా ఒక మనుష్యుని యొక్క సర్వమును సూచిస్తాయి. ఉదాహరణకు, దేవుడు ఆదాములోనికి జీవవాయువును ఊదినప్పుడు, ఆదాము "జీవాత్మ" అయ్యాడు అని ఆది. 2:7 సెలవిస్తుంది. ఈ సందర్భములో, అతడు సజీవమైన, శ్వాస పీల్చుకొను మానవుడైయ్యాడని అర్థం. మరియు యోహాను 15:13లో, మన స్నేహితుల కొరకు *ప్రాణము* — *సుఖే* — పెట్టుట ఉన్నతమైన ప్రేమ అని వర్ణించినప్పుడు మన శారీరిక జీవితములను సూచించుటకు యేసు *సుఖే* అను పదమును ఉపయోగించాడు.

మన అభౌతిక భాగముల కొరకు ఉపయోగించబడు మరొక సాధారణమైన పదము "ఆత్మ," మరియు ఇది హెబ్రీ పదమైన *రుఆఖ్* లేక గ్రీకు పదమైన *న్యుమా*ను అనువదిస్తుంది. ఈ రెండు పదములు చాలాసార్లు మానవ స్వభావము యొక్క అభౌతిక విషయములన్నిటిని సూచిస్తాయి, మరియు ఈ భావనలో, ఇవి ప్రాణమునకు ఉపయోగించబడిన పదములకు పర్యాయపదములుగా ఉన్నాయి. అయితే, "ఆత్మ" అను పదము "శ్వాస," "గాలి," లేక 2 తిమోతి 1:7లో "పిరికితనముగల ఆత్మ" అను మాటలో ఉపయోగించినట్లు వైఖరి లేక తీరు వంటి అనేక ఇతర విషయములను కూడా సూచించవచ్చు.

ఈ పదములు గాక, మన అభౌతిక తత్వములోని అనేక విషయములను వర్ణించుటకు లేఖనము అనేక పదములను ఉపయోగిస్తుంది. ఉదాహరణకు, రోమా. 7:23లో ఇవ్వబడిన "మనస్సు" మన తార్కిక, నైతిక, మరియు జ్ఞానసంబంధమైన ఆలోచనకు పీఠముగా గుర్తించబడుతుంది. మరియు "హృదయము" కొన్నిసార్లు మన అంతరంగ జీవితములను గుర్తిస్తుంది, లేక 1 సమూ. 16:7 మరియు 2 తిమోతి 2:22లో వలె మన ఆలోచనలు, చిత్తము, భావనలు మరియు భావోద్వేగముల యొక్క అభౌతిక మూలములను గుర్తిస్తుంది. మన పేగులను, గర్భమును లేక అంతరంగ భాగములను వర్ణించుటకు ఉపయోగించబడిన హెబ్రీ పదమైన *మెయహ్* కూడా కొన్నిసార్లు కీర్తనలు 40:8 వంటి చోట్ల అభౌతికమైన విషయములను సంబోధించుట కొరకు ఉపయోగించబడింది.

మరియు అవును, మన మనస్సాక్షి, ఆశలు, తర్కము, ఆలోచనలు, మనస్సు మరియు అనేక ఇతర భావోద్వేగాల వంటి అభౌతిక అస్తిత్వములోని అనేక భాగములను ఉపయోగించుట కొరకు బైబిలు అనేక ఇతర పదములను కూడా ఉపయోగిస్తుంది. సాధారణంగా, మన దేహముల వలెనె, మన అభౌతిక

ఆత్మ లేక ప్రాణము అని మనము గుర్తించు ఒక విశాలమైన పూర్ణతను ఈ భాగములన్ని చెందుతాయని వేదాంతవేత్తలు అర్థము చేసుకున్నారు.

> ఒక మానవుడు ప్రాణము మరియు మనస్సు, హృదయము మరియు ఆత్మ అను పదముల ద్వారా ఏ విధంగా వర్ణించబడినాడు అనుటకు బైబిలులో మనకు వర్ణనలు ఉన్నాయి, మరియు ఈ పదములలో కొన్ని పర్యాయపదములుగా ఉండి, ఒకదానితో మరొకటి అతివ్యాప్తి కలిగి ఉంటాయిగాని, వాటికి వేర్వేరు పనులు ఉన్నాయి. కాబట్టి, హృదయము ఆత్మీయ మూలమునకు మరియు ఒక వ్యక్తి యొక్క కేంద్రమునకు రూపకముగా ఉన్నది. మనస్సు హృదయములో భాగమైయుండగలదు, చిత్తము హృదయములో భాగమైయుండగలదు, భావోద్వేగాలు హృదయములో ఉంటాయి. కాబట్టి, హృదయము ఆలోచిస్తుంది, హృదయము ఎంపిక చేసుకుంటుంది, హృదయము నమ్ముతుంది, హృదయము భావనలను అనుభవిస్తుంది. ఆత్మ మరియు ప్రాణము కూడా అతివ్యాప్తి కలిగియుంటాయి. కాబట్టి, హృదయము ఆత్మకు కేంద్రముగాను మరియు ప్రాణమునకు కేంద్రముగాను ఉంటుంది, కాని ఆత్మ మరియు ప్రాణములను పర్యాయపదములుగా ఉపయోగించిన సందర్భములు తక్కువ. ఎందుకంటే, అవి పోలిక కలిగినవిగా ఉన్నాయి. నా ఆలోచన ప్రకారం, "ఆత్మ" అనునది మానవుని యొక్క అభౌతిక భాగము కొరకు ఉపయోగించబడింది; మరియు దేవదూతలు ఆత్మలైయున్నారు, మరియు దేవుడు ఆత్మయైయున్నాడు. కాబట్టి, ఇది అభౌతికమైనది. "ప్రాణం" అనునది ఆత్మ మరియు శరీరముతో సహా అస్తిత్వమంతటిని సూచించుటకు ఉపయోగించబడింది. కాబట్టి, ఒకరు మరణించిన తరువాత కూడా వారిని ప్రాణం అని పిలువవచ్చుగాని, వారు మరణించిన తరువాత వారిని ఆత్మ అని మాత్రం సాధారణంగా పిలువరు. కాబట్టి, ఇది అతివ్యాప్తితో కూడిన ఉపయోగముగా ఉన్నది. ఆత్మ ఒక భాగమైయున్నది మరియు ప్రాణము మరొక భాగమైయున్నదని ఇక్కడ సూచించబడుటలేదని నా ఆలోచన. ఇది మానవుడు ఒక లోతైన ఆత్మీయ వాస్తవముగా ఉన్నాడు అని పలు విధములుగా మాట్లాడుట మాత్రమే, మరియు మనలో దేహము మాత్రమే గాక అది ఆత్మీయమైన, అదృశ్యమైన, అభౌతిక విషయమైనప్పటికీ దానిలో సంక్లిష్టత ఉన్నదని ఇక్కడ అర్థము. కాబట్టి, ఇది కొంత వరకు క్లిష్టమైనదిగా ఉన్నది.
>
> — డా. జాన్ మెకిన్లే

మన అభౌతిక ప్రాణమునకు ఈ సామన్య పరిచయమును దృష్టిలో ఉంచుకుంటే, మనము దగ్గరగా పరిశీలించవలసిన మరొక మూడు అనుసంధాన ఆలోచనలు ఉన్నాయి: ప్రాణముల యొక్క ఆరంభము, మన ప్రాణముల యొక్క అమరత్వము, మరియు మన అభౌతిక కూర్పును గూర్చి మరొక



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అభిప్రాయము, దీనినే "ముక్కోణ విభజన" అని పిలుస్తారు. ప్రాణము యొక్క ఆరంభముతో ప్రారంభిద్దాము.

## ఆరంభము

మానవ ప్రాణము యొక్క ఆరంభమును గూర్చి అనేక అభిప్రాయములు ఉన్నాయి. ఒక వ్యక్తి గర్భము దాల్చబడినప్పుడు ప్రతి మనుష్యుని కొరకు దేవుడు ఒక వ్యక్తిగత ప్రాణమును సృష్టిస్తాడని "సృష్టివాదులు" అని పిలువబడు కొందరు వేదాంతవేత్తలు నమ్ముతారు. జెకర్యా 12:1 వంటి వాక్యభాగములు ఈ అభిప్రాయమును సమర్థిస్తాయి, అక్కడ దేవుడు మానష్యుల అంతరంగములో జీవాత్మను సృజించాడు అని వ్రాయబడియున్నది. సృష్టివాదులు యెషయా 42:5 మరియు హెబ్రీ. 12:9 వంటి వాక్యభాగములను కూడా ఉద్ధరణముగా చెబుతారు, అక్కడ దేవుడు ప్రాణముల యొక్క సృష్టికర్త అని సూచించబడింది.

మానవులు తమ ప్రాణములను నేరుగా తమ తల్లిదండ్రుల యొద్ద నుండి పొందుతారని "పరంపరవాదులు" అని పిలువబడు ఇతర వేదాంతవేత్తలు నమ్ముతారు. ఈ అభిప్రాయము ప్రకారం, మన తల్లిదండ్రుల శరీరములు మన శరీరములకు జన్మనిచ్చు విధముగానే, మన తల్లిదండ్రుల ప్రాణములు మన ప్రాణములకు జన్మనిస్తాయి. దేవుడు ఒక పాపముతో నిండిన ప్రాణమును ఎందుకు సృష్టిస్తాడు అను విషయమును వివరించుట కష్టము కాబట్టి, ప్రజలు పాపభరితమైన ప్రాణములతో ఎందుకు జన్మిస్తారో వివరించుటకు పరంపరవాదము చాలాసార్లు ఉపయోగించబడుతుంది. పరంపరవాదులు రోమా. 5:12, అక్కడ మనము స్వాభావిక లేక సామాన్య తరము ద్వారా ఆదాము నుండి పాపమును స్వాస్థ్యముగా పొందుకున్నామని సూచించబడింది, మరియు హెబ్రీ. 7:9, 10, అక్కడ లేవీ తన పితరుడైన అబ్రాహాము యొక్క బీజములో దాగియున్నాడని బోధింపబడింది, వంటి వాక్యభాగముల మీద ఆధారపడతారు.

మన ప్రాణములు దేవుని యొద్ద నుండి కలుగుతాయి అను నిశ్చయతను మనము కలిగియుండవచ్చు. కాని అది ఎలా జరుగుతుంది అను విషయము గూర్చి స్పష్టత లేదు. కాబట్టి ఈ పాఠములలో, మనము ఏ అభిప్రాయము యొక్క పక్షమును కూడా తీసుకోము.

> **బైబిలు మన ప్రాణము యొక్క ఆరంభమును గూర్చి మరియు అది ఎలా వచ్చింది మరియు అది ఎలా చేయబడింది అను విషయములను గూర్చి చెప్పాలని అనేకమంది ప్రజలు ఆశిస్తారు. బైబిలు ఈ ప్రశ్నలను గూర్చి స్పష్టతనియ్యదు, కాని మానవుడు కేవలం భౌతిక దేహము మాత్రమే కాదు అని మాత్రం అది మనకు బోధిస్తుంది; మానవునిలో అభౌతిక భాగము కూడా ఉన్నది. మానవునికి దేహము, ఆత్మ మరియు ప్రాణము ఉన్నాయి. దేవుడు మానవుని సృజించినప్పుడు, ఆయన అతనిలోనికి జీవవాయువును ఊదగా అతడు జీవాత్మ అయ్యాడు. ఇది ఆత్మీయ భాగము. అది ఎలా వచ్చినదో బైబిలు మనకు తెలియజేయదు, కాని అది ఉనికిలో ఉన్నది, మరియు మనము దానిని జాగ్రత్తగా చూసుకోవాలని మాత్రం బైబిలు చెబుతుంది. మానవునిలోని ఈ భాగము రొట్టె లేక సాధారణ భౌతిక వస్తువుల ద్వారా సంతృప్తిని పొందదు. అగస్టిన్ దీనిని ఈ విధంగా వివరించాడు:**



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> మన శారీరిక మరియు భౌతిక జీవితములలో మనలను సంపూర్ణులు చేయుటకు మన జీవితములలో యేసును కలిగియుండవలసిన అవసరత ఉన్నది.
>
> — డా. రియాద్ ఖాస్సిస్, అనువాదము

ఇప్పటి వరకు మన అభౌతిక ప్రాణము యొక్క ఆరంభమును గూర్చి చూశాము కాబట్టి, ఇప్పుడు దాని యొక్క అమరత్వమును చూద్దాము.

## అమరత్వము

మన దేహములు మరణించిన తరువాత కూడా మన ప్రాణములు లేక ఆత్మలు ఉనికిలో కొనసాగుతాయని బైబిలు బోధిస్తుంది. మన దేహములు సమాధులలో ఉండగా, దుష్టుల ప్రాణములు నరకములో తాత్కాలిక శిక్షను అనుభవిస్తాయి, మరియు విశ్వాసులు పరలోకములో తాత్కాలిక ఆశీర్వాదములను అనుభవిస్తారు. వేదాంతవేత్తలు "మధ్యంతర స్థితి" అని పిలచు కాలములో లేక ఇప్పుడు భూమి మీద మన జీవితములకు మరియు క్రీస్తు తిరిగివచ్చినప్పుడు కలుగు సాధారణ పునరుత్థానమునకు మధ్య కాలములో ఇది జరుగుతుంది. 2 కొరింథీ. 5:8లో పౌలు సెలవిచ్చినట్లు:

> ... యీ దేహమును విడిచిపెట్టి ప్రభువునొద్ద నివసించుటకు ఇష్టపడుచున్నాము (2 కొరింథీ. 5:8).

మన మానవ స్వభావము యొక్క అభౌతిక స్థితి మరణమును అధిగమిస్తుంది అని పౌలు చెబుతున్నాడు. మరియు మనము విశ్వాసులమైతే, మన ప్రాణము ప్రభవు యొద్దకు చేరుతుంది. లూకా 23:43; అపొ. 7:59; ఫిలిప్పీ. 1:23, 24; మరియు ప్రకటన 6:9లో కూడా లేఖనము ఇదే విధముగా మాట్లాడుతుంది.

అవిశ్వాసుల ప్రాణములకు కూడా ఇలాంటిదే జరుగుతుంది. అయితే పరలోకములో దేవుని సన్నిధిని అనుభవించుటకు బదులుగా, వారు నరకములో శ్రమననుభవిస్తారు. యేసు లూకా 12:4-5లో బోధించినట్టుగా:

> నా స్నేహితులైన మీతో నేను చెప్పునదేమనగా దేహమును చంపిన తరువాత మరేమియు చేయనేరని వారికి భయపడకుడి... చంపిన తరువాత నరకములో పడద్రోయ శక్తిగలవానికి భయపడుడి, ఆయనకే భయపడుడని మీతో చెప్పుచున్నాను (లూకా 12:4-5).

నరకము మరణము ఉన్న స్థలమైనప్పటికీ, లేఖనములో మరణము అనగా ఉనికిలో ఉండుట మానుట కాదని గుర్తించుట చాలా అవసరమైయున్నది. బదులుగా, అది దేవుని ఉగ్రతను అనుభవించుట అయ్యున్నది. కాబట్టి, శిక్ష మరియు ఆశీర్వాదముల దృష్టికోణములో, నరకములో ఉన్న ప్రాణములు మరణమునొందాయి. కాని ఉనికికి సంబంధించిన దృష్టికోణములో, ఆ ప్రాణములు నిత్యము కొనసాగుతాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

తాత్కాలిక శిక్ష మరియు ఆశీర్వాదము గల మధ్యంతర స్థితి తరువాత, సాధారణ పునరుత్థానములో మన ప్రాణములు మన శరీరములతో ఐక్యపరచబడతాయి. ఆ సమయమందు, మనము మన చివరి, శాశ్వత గమ్యమునకు చేరుకుంటాము. దుష్టులు నరకములో శారీరికముగాను, ఆత్మీయముగాను శ్రమ అనుభవిస్తారు. అయితే విశ్వాసులముగా, మన పునరుత్థాన శరీరములు మన అమర్త్యమైన ప్రాణములతో ఐక్యపరచబడినప్పుడు, నూతన ఆకాశములు మరియు నూతన భూమిలో మనము శారీరికముగాను, ఆత్మీయముగాను క్రీస్తుతో జీవిస్తాము.

దాని ఆరంభము మరియు అమరత్వము దృష్ట్యా ఇప్పటి వరకు మనము మానవాళి యొక్క అభౌతిక ప్రాణములను గూర్చి చూశాము కాబట్టి, ఇప్పుడు మనము ముక్కోణ విభజన అను సిద్ధాంతమును చూచుటకు సిద్ధముగా ఉన్నాము.

## ముక్కోణ విభజన

మానవులు కేవలం *భౌతిక* జీవులు మాత్రమే కాదని క్రైస్తవులముగా మనకు తెలుసు. ఎందుకంటే, లేఖనము మన అభౌతిక ప్రాణములను గూర్చి అనేక విధాలుగా మాట్లాడుతుంది. ఇవాంజెలికల్ వేదాంతవేత్తలు మరియు పండితుల మధ్య ఉనికిలో ఉన్న అత్యంత సామాన్యమైన అభిప్రాయమును ఇప్పటికే మనము వర్ణించాము, దానిని మనము “ద్వంద్వ విభజన,” లేక ద్వైపాక్షిక అభిప్రాయము అని పిలుస్తాము. మానవులు *రెండు* ప్రధానమైన భాగముల ద్వారా నిర్మించబడ్డారు అని ఈ సిద్ధాంతము తెలియజేస్తుంది: శరీరము మరియు ప్రాణము.

అయినప్పటికీ, మన కూర్పు భౌతిక శరీరము మరియు అభౌతిక ప్రాణముల దృష్ట్యా సరిగా వర్ణించబడగలదు అను విషయమును ఇవాంజెలికల్ వేదాంతవేత్తలు అందరు నమ్మరు. బదులుగా, కొంత మంది వేదాంతవేత్తలు “ముక్కోణ విభజన”ను ఉద్ఘాటిస్తారు. ఈ అభిప్రాయము ప్రకారం మానవ అస్తిత్వములో *మూడు* భాగములున్నాయి: శరీరము, ప్రాణము మరియు ఆత్మ. ముక్కోణ విభజన ప్రధానముగా మానవ ప్రాణము మరియు ఆత్మ మధ్య వ్యత్యాసము చూపు కొన్ని వచనములను ఉపయోగిస్తుంది. ఉదాహరణకు, హెబ్రీ. 4:12లో ఇలా వ్రాయబడియున్నది:

> దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు... (హెబ్రీ. 4:12).

ఈ వచనము ఆత్మ మరియు ప్రాణములను మానవులలోని విభిన్నమైన అభౌతిక భాగములుగా కనుపరుస్తుంది అని ముక్కోణ విభజన వాదులు వాదిస్తారు. 1 కొరింథీ. 15:44, మరియు 1 థెస్స. 5:23లో నుండి కూడా ఇలాంటి వాదనలనే చేశారు.

ఈ వచనముల ఆధారంగా, ఆత్మ మరియు ప్రాణము ఒకటి కాదని ముక్కోణ విభజనవాదులు వాదిస్తారు. మన ప్రాణము మన శరీరమును ఉత్తేజపరచు, ఆశలను, ఆకలిని కలిగించు లోకానుసార అభౌతిక కార్యకలాపాలతో గుర్తించబడింది. దీనికి భిన్నముగా, మన ఆత్మ దేవునితో అనుబంధముతో సహా ఉన్నతమైన అభౌతిక కార్యకలాపాలకు సంబంధించినదిగా ఉన్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అయితే మనము ద్వంద్వ విభజనను ఉద్ఘాటించినా లేక ముక్కోణ విభజనను ఉద్ఘాటించినా, అనేకమంది ఇవాంజెలికల్ క్రైస్తవులు మంచి మనస్సాక్షితో ఇతర అభిప్రాయమును కలిగియుంటారని మనము గుర్తించాలి. మరియు మానవులు కొంత వరకు భౌతికముగాను, కొంత వరకు అభౌతికముగాను ఉంటారని ద్వంద్వ విభజనవాదులు మరియు ముక్కోణ విభజనవాదులు ఇరువురు ఒప్పుకుంటారు.

> మానవులను గూర్చి ద్వైపాక్షిక మరియు ముక్కోణ అభిప్రాయములు చాలా కాలము వరకు చర్చించబడినవి, మరియు ఈ రెంటికి కొంత వ్యాఖ్యాన అధికారము ఉన్నది... కాబట్టి, దీనిని గురించి మనము గొడవపడకూడదు, మరియు ఒకరిని సంప్రదాయవాదిగాను, మరొకరిని మతవైపరిత్యునిగాను ఎంచునంత ప్రాముఖ్యమైన ప్రశ్న ఇది కానేకాదు.
>
> — డా. రమేష్ రిచర్డ్

మన దేహములు మరియు మన ప్రాణములు రెండు ప్రాముఖ్యమైనవే అని మన అస్తిత్వముల యొక్క కూర్పు తెలియజేస్తుంది. కొన్నిసార్లు మనము ఆత్మీయత మీద ఎంత దృష్టిపెడతామంటే, మన శారీరిక అవసరతలు లేక మన చుట్టు ఉన్నవారి యొక్క శారీరిక అవసరతలను గూర్చి పట్టించుకోకుండా ఉంటాము. లేక, చాలాసార్లు, భూమి మీద మన భౌతిక జీవితము యొక్క ప్రాముఖ్యతను ఎంతగా ఉద్ఘాటిస్తామంటే, మన ఆత్మీయ అభివృద్ధి పట్ల తగిన శ్రద్ధను పెట్టుట మరచిపోతాము. శరీరము-ప్రాణముగల జీవులుగా మన కూర్పు ఈ రెంటి యొక్క ప్రాముఖ్యతను — మరియు పరస్పరాధారితమును — గుర్తించునట్లు మనలను ప్రోత్సహిస్తుంది. మనము నిజముగా ఆత్మీయ మనస్సు గలవారమైతే, భౌతిక లోకములో మన శారీరములతో మనము దేవుని గౌరవిస్తాము, మరియు ఇతరుల యొక్క భౌతిక అవసరతల పట్ల కూడా శ్రద్ధ వహిస్తాము. మరియు నిజముగా మన శరీరములతో దేవుని మహిమపరచుటకు మరియు ఆయన పనిని చేయుటకు మనము కోరినట్లయితే, అది మన హృదయములలో మరియు ప్రాణములలో ఆత్మీయ అభివృద్ధిని కలిగిస్తుంది.

ఆరంభములో మానవులు ఏ విధంగా ఉండేవారు అను విషయమును గూర్చిన మన పాఠంలో, మానవాళి యొక్క సృష్టి మరియు మన అస్తిత్వముల యొక్క కూర్పును గూర్చి ఇప్పటి వరకు మనము చూశాము. ఇప్పుడు మన చివరి అంశమును చూద్దాము: దేవునితో మానవాళి యొక్క ఆరంభ నిబంధన అనుబంధం.

## నిబంధన

దేవుడు ఆదాము హవ్వలను సృజించినప్పుడు, ఆయన వారిని భూమి మీద స్వతంత్రులుగా విడిచిపెట్టి, వారికి ఇష్టమొచ్చినట్లు ఉండుటకు విడిచిపెట్టలేదు. ఆయన వారిని ఒక ఉద్దేశ్యము కొరకు సృష్టించాడు: ఆయన భూలోక రాజ్యమును నిర్మించుటకు. మరియు ఈ పనిని చేయుటకు కావలసిన సామర్థ్యతను మరియు సహాయమును వారికి అనుగ్రహించాడు. వారు స్వామిభక్తి కలిగియుండుటకు

మరియు నైపుణ్యముతో పని చేయుటకు అవసరమైన నియమములను ఆయన స్థాపించాడు. ఆయనకు విధేయులైతే వారు పొందు ఆశీర్వాదములను గూర్చి, మరియు విధేయులు కాకపోతే వారు పొందు శిక్షలను గూర్చి ఆయన వారికి వివరించాడు. వేదాంతశాస్త్ర పరిభాషలో, దేవుడు తనకు మానవాళికి మధ్య ఒక నిబంధన అనుబంధమును స్థాపించాడని మనము చెప్పవచ్చు.

పాత మరియు క్రొత్త నిబంధనల చరిత్ర అంతటిలో, దేవుడు తన ప్రజలతో అధికారిక అనుబంధములను స్థాపించాడు. ఈ అధికారిక అనుబంధములలోని షరతులను చాలా సార్లు లేఖనము "నిబంధనలు" అని పిలచు వాటిలో వ్రాసేవారు, ఈ పదము *బెరిత్* అను హెబ్రీ పదము నుండి *డియతెకె* అను గ్రీకు పదము నుండి అనువదించబడింది. ఈ నిబంధన అనుబంధములు పురాతన అంతర్జాతీయ నిబంధనలను, ముఖ్యముగా గొప్ప చక్రవర్తులు లేక "ప్రభువులు" మరియు వారిని సేవించిన సామంత రాజుల మధ్య చేయబడిన ఒప్పందములను ప్రతిబింబించాయి.

పురాతన ఒప్పందములలో మూడు లక్షణములు ఉండేవి: తన యొక్క సామంత రాజు పట్ల ప్రభువు చూపిన దయ, సామంత రాజు నుండి ప్రభువు ఆశించిన స్వామిభక్తి, మరియు సామంత రాజు యొక్క విధేయత లేక అవిధేయతకు కలుగు పరిణామాలు. మరియు ఈ ఒప్పందములు, లేక నిబంధనలు కొన్ని తరముల పాటు కొనసాగాయి, కాబట్టి సామంత రాజుల వారసులు ప్రభువుల వారసులను సేవించుచు వచ్చారు. ఇదే విధముగా, దేవుని నిబంధనలు ఆయన ప్రజల పట్ల ఆయన చూపిన దయను నమోదు చేశాయి, మరియు ఆయనకు వారు చూపవలసిన స్వామిభక్తిలోని అర్హతలను వివరించాయి, మరియు ఆ అర్హతలకు విధేయత లేక అవిధేయత చూపుట వలన కలుగు పరిణామాలను వర్ణించాయి.

ఇప్పుడు, ఆది. 1-3 అధ్యాయములలోని మానవుల సృష్టిని గూర్చిన నివేదికలో, హెబ్రీ భాష *బెరిత్* అను పదమును ఉపయోగించదు. పాత నిబంధన యొక్క ఆదిమ గ్రీకు అనువాదమైన సెప్టుజెంట్ కూడా అక్కడ *డియతెకె* అను పదమును ఉపయోగించదు. ఫలితంగా, దేవునికి ఆదాముకు మధ్య ఉన్న అనుబంధమును నిబంధన అని పిలచుటకు కొందరు వేదాంతవేత్తలు తిరస్కరిస్తారు. అయినను, దేవుడు ఆదాముతోను, ఆదాము ద్వారా మిగిలిన మానవాళి అంతటితోను నిబంధనను చేశాడని లేఖనము బలముగా సూచిస్తుంది.

ఒక విషయం ఏమిటంటే, ఆదాముతో దేవుడు కలిగియుండిన అనుబంధములో సాధారణ నిబంధన మూలకములన్ని ఉన్నాయి. దేవుడు స్పష్టముగా ఆదాముపైన సార్వభౌమ, సర్వోన్నత రాజైయున్నాడు. మరియు, ఆది. 1:28లో ఇంతకు ముందు మనము చూసినట్లు, దేవుడు మానవాళిని తమ సామంతులుగా లేక సేవక రాజులుగా నియమించి ఆయన తరుపున సృష్టిని పాలించమని వారిని హెచ్చరించాడు.

అంతేగాక, ఆదాముతో దేవుడు కలిగియుండిన నిబంధనలో దేవుని దయ, ఆదాము చూపవలసిన స్వామిభక్తి యొక్క అవసరత, మరియు ఆదాము విధేయత లేక అవిధేయత వలన కలుగు పరిణామాలు ఉన్నాయి. ఈ నిబంధనలోని మూలకములను మరింత క్షుణ్ణంగా మరికొద్ది సేపట్లో పరిశీలన చేద్దాము. కాబట్టి, ప్రస్తుతానికి దానిలో ఈ మూలకములు ఉండుట నిబంధన అనుబంధము యొక్క ఉనికిని కనుపరుస్తాయి అని మాత్రం మనము గుర్తించవచ్చు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మరొక వైపు, ఆదాముతో దేవుని యొక్క నిబంధన అనుబంధం ఆదికాండములో తరువాత నోవహు కథనములో కూడా కనిపిస్తుంది. ఆది. 6:18లో దేవుడు నోవహుతో ఇలా సెలవిచ్చాడు:

> నీతో నా నిబంధన స్థిరపరచుదును (ఆది. 6:18).

ఇక్కడ "స్థిరపరచు" అను పదము *కుమ్* అను హెబ్రీ పదము యొక్క అనువాదమైయున్నది. ఇది *ఉనికిలో ఉన్న* నిబంధనను నిర్ధారించుటకు ఉపయోగించు సాధారణ పదమైయున్నది. ఒక క్రొత్త నిబంధనను స్థాపించుటకు ఉపయోగించు క్రియా పదము *కరాత్.*

కాబట్టి, దేవుడు నోవహుతో తన నిబంధనను "స్థిరపరచుదును" అని చెప్పినప్పుడు, అప్పటికే ఉనికిలో ఉన్న నిబంధన అనుబంధమును నోవహుతో నిర్ధారిస్తానని ఆయన చెప్పాడు. మరియు ఇక్కడ ఆదాముతో దేవుడు చేసిన అనుబంధము మాత్రమే ఆదికాండములో కనిపిస్తుంది. ఆదాము నిబంధనను గూర్చి హోషేయ చేసిన ప్రస్తావన ఈ అనువాదమును నిర్ధారిస్తుంది. హోషేయ 6:7లో అతని మాటలు మీకు జ్ఞాపకముండియుంటాయి:

> ఆదాము నిబంధన మీరినట్లు వారు నాయెడల విశ్వాసఘాతకులై నా నిబంధనను మీరియున్నారు (హోషేయ 6:7).

అంతేగాక, యిర్మీయా 33:20, 25 సృష్టిని గూర్చి ఆయన చేసిన నిబంధనను ప్రస్తావిస్తుంది. ఈ నిబంధన సృష్టి వారములో చేయబడినట్లుగా ఉన్నది, కాబట్టి దేవుని సామంతులుగా ఇది ఆదాము హవ్వలను కూడా స్వాభావికముగా కలిగియుంటుంది.

ఆదాముతో దేవుని అనుబంధము, క్రీస్తుతో దేవుని అనుబంధముతో పోల్చబడుట ఆదాముతో దేవుడు నిబంధనను చేశాడు అనుటకు మరొక రుజువుగా ఉన్నది. రోమా. 5:12-19లో పౌలు దీనిని గూర్చి విశేషముగా వ్రాశాడు. మరియు క్రీస్తుతో దేవుని అనుబంధము కూడా ఒక నిబంధన అయ్యున్నది. ఈ సత్యము హెబ్రీ. 7-13 అధ్యాయములలో మరలా మరలా పునరావృతమవుతుంది. మరియు యేసు స్వయంగా దీనిని ఆఖరు భోజనములో ప్రస్తావించాడు: లూకా 22:20లో యేసు శిష్యులతో ఇలా సెలవిచ్చాడు:

> ఈ గిన్నె మీ కొరకు చిందింపబడుచున్న నా రక్తము వలననైన క్రొత్త నిబంధన (లూకా 22:20).

మనము ఇంతకు ముందు చెప్పినట్లుగా, ఆదాముతో దేవుని అనుబంధమును వర్ణించుటకు మోషే *బెరిత్* అను పదమును ఉపయోగించలేదు. అయితే దానిని మనము ఏ పదముతో పిలచినప్పటికీ, ఆదాము మరియు దేవునికి మధ్య జరిగిన ఒప్పందము ఒక నిబంధనలో ఉండవలసిన గుణములన్నిటిని కలిగియుండినది అను నిశ్చయతను మనము కలిగియుండవచ్చు. మరియు చారిత్రికముగా, వేదాంతవేత్తలు కూడా దీనికి అంగీకరించారు. ఉదాహరణకు, దేవుడు మరియు ఆదాముకు మధ్య జరిగిన అనుబంధమును వేదాంతవేత్తలు తరచుగా "ఆదాము నిబంధన" అని పిలుస్తారు, ఎందుకంటే ఆదాము తన ప్రజలకు శిరస్సుగాను, నిబంధన యొక్క మొదటి మానవ పాలకునిగాను ఉన్నాడు. దీనిని వారు "జీవన నిబంధన" అని కూడా పిలుస్తారు, ఎందుకంటే ఆదాము దానిని ఉల్లంఘించకుండా ఉండియుంటే



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అది నిత్య జీవమునకు కారణమైయ్యేది. వారు దానిని "సృష్టి నిబంధన" అని కూడా పిలచారు, ఎందుకంటే అది సృష్టి వారములో చేయబడినది మరియు సృష్టి క్రమమంతటి కొరకు పరిణామములను కలిగియున్నది. మరియు దానిని వారు "క్రియల నిబంధన" అని పిలచారు, ఎందుకంటే మానవుల యొక్క విధేయతా కార్యముల ఆధారంగా అది వారికి జీవమును వాగ్దానము చేసింది.

> "క్రియల నిబంధన" ఆదికాండములోని ఆరంభ అధ్యాయములలో స్థిరపరచబడిన నియమములను సూచిస్తుంది, దానిలో దేవుడు ఆదికాండము 2వ అధ్యాయములో ఆదాము యొద్దకు వచ్చి మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలమును తినవద్దని, దానిని తినిన రోజున నిశ్చయముగా మరణించుదువని చెప్పాడు. క్రియల నిబంధన ఆదాము ఎదుట జీవ మరణములను ఉంచింది. ఆదాము దేవునికి అవిధేయుడైతే అతడు మరణిస్తాడు. ఆదాము దేవునికి విధేయుడైతే, విధేయతలో కొనసాగితే, అతనికి నిశ్చయముగా జీవము కలిగేది, కాని అతడు అలా చేయలేదు. మరియు పౌలు రోమా. 5 మరియు 1 కొరింథీ. 15లో బోధించుచునట్లు ఆదాము ఒక ప్రతినిధిగా ఉన్నాడు. అంటే అర్థము ఏమిటంటే, ఆదాము విధేయుడైనప్పుడు లేక అవిధేయుడైనప్పుడు, మరిముఖ్యముగా అవిధేయుడైనప్పుడు, అతని వారసులకు ప్రతినిధిగా అతడు దానిని చేశాడు, తద్వారా అతడు పాపము చేసినప్పుడు, మరణము లోకమునకు వచ్చినప్పుడు, అతని పాపము అతని వారసులకు ఆపాదించబడింది మరియు అతని మరణము కూడా ఆపాదించబడింది.
>
> — డా. గై వాటర్స్

ఆదాముతో దేవుడు చేసిన నిబంధనను ఇంతకు ముందు మనము ప్రస్తావించిన నిబంధన యొక్క మూడు ప్రాధానమైన లక్షణముల దృష్ట్యా పరిశీలన చేద్దాము. మొదటిగా, మానవాళి పట్ల దేవుని యొక్క దైవికమైన దయను మనము చూద్దాము. రెండవదిగా, ఆదాము మరియు అతని వారసుల నుండి దేవుడు కోరిన మానవ స్వామిభక్తిని పరీక్షించుదాము. మూడవదిగా, మానవాళి యొక్క విధేయత మరియు అవిధేయతలకు తగిన పరిణామాలను పరిశీలిద్దాము. దేవుని యొక్క దైవికమైన దయతో ఆరంభించుదాము.

## దేవుని దయ

దేవుని దయ అనగా ఆయన తన సృష్టముల పట్ల చూపు మంచితనము మరియు కనికరము అయ్యున్నవి, ఆది. 1, 2లో ఆదాము హవ్వలకు ఆయన చేసిన మంచి పనుల వంటివి. ఉదాహరణకు, దేవుడు ఆదాము హవ్వలను తన స్వరూపమందు చేసి, సృష్టి యావత్తు మీద వారికి అధికారమును ఇచ్చాడు. కీర్తనలు 8:4-6లో సుపరిచితమైన మాటలలో దావీదు ఈ దయను గూర్చి వ్రాశాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు? నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు? దేవునికంటె వానిని కొంచెము తక్కువవానిగా చేసియున్నావు. మహిమా ప్రభావములతో వానికి కిరీటము ధరింపజేసియున్నావు. నీ చేతిపనులమీద వానికి అధికారమిచ్చియున్నావు.... [సమస్తమును] వాని పాదములక్రింద ఉంచియున్నావు (కీర్తనలు 8:4-6).

"నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు?" అని దావీదు అడిగినప్పుడు, దేవుని యొద్ద నుండి మనము పొందిన గౌరవమునకు మానవులు అర్హులు కారని అతడు ఒప్పుకొనుచున్నాడు. ఆదాము హవ్వలకు మరియు వారి వారసులకు సృష్టి మీద అధికారము ఇచ్చుట ద్వారా దేవుడు చూపిన దయను బట్టి దావీదు విశేషముగా ఆకర్షితుడైయ్యాడు.

ఆశ్రయమును మరియు ఆహారమును ఇచ్చుట ద్వారా మానవులతో ఆయన చేసిన నిబంధనలో మరొక విధముగా దేవుడు దయను వ్యక్తపరచాడు. విశేషముగా, ఆది. 2:8లో మనము నేర్చుకొనుచున్నట్లు, ఆదాము హవ్వలు ఏదెను తోటలో నివసించుటకు ఆయన అనుమతినిచ్చి, వారికి అవసరమైన ఆహారమంతటిని వారికి అనుగ్రహించాడు. ఆది. 1:29లో దేవుడు ఆదాముతో ఇలా పలికాడు:

> ఇదిగో భూమిమీదనున్న విత్తనములిచ్చు ప్రతి చెట్టును విత్తనములిచ్చు వృక్షఫలముగల ప్రతి వృక్షమును మీ కిచ్చి యున్నాను; అవి మీ కాహారమగును (ఆది. 1:29).

ఆదాము పాపములో పడిపోయిన తరువాత కూడా దేవుని నిబంధన దయ స్పష్టముగా కనిపించింది. ఆది. 2:17లో, మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలమును తిని ఆయన నియమమును ఉల్లంఘిస్తే మానవాళి మరణిస్తుంది అని దేవుడు ఆదామును హెచ్చరించాడు. అయితే వారు దానిని తినినప్పుడు, వారు మరణించలేదు — కనీసం భౌతికముగా. బదులుగా, దేవుడు వారి విమోచన కొరకు ఒక మార్గమును అనుగ్రహించి, తన రక్షించు కృపను వారి మీద కుమ్మరించాడు. మరియు ఆయన తన ప్రజలకు తరము తరువాత తరమునకు, తమ పాపమును ఒప్పుకొని రక్షణ నిమిత్తము దేవుని వైపుకు తిరిగినవారికి ప్రతి ఒక్కరికి కృపను చూపుట కొనసాగించాడు.

> ఆదికాండము 1 మరియు 2లో, మానవాళి కొరకు దేవుడు సర్వమును సృష్టించాడు; ఆదాము హవ్వల కొరకు మాత్రమే కాదుగాని, వారి వారసులందరి కొరకు సృష్టించాడు. [అవును], పతనము తరువాత, మానవాళి అంతా ఆరంభ సృష్టిని అనుభవిస్తుంది. ఇంకా అద్భుతమైన విషయం ఎమింటంటే, [మన] ప్రభువైన యేసు క్రీస్తు ఈ భూమి మీద సంచరించినప్పుడు, ఆయన ప్రకటించిన, ప్రసంగించిన ఉదాహరణలు [కూడా] చాలా వరకు ఆదికాండము 1 మరియు 2లో ఉన్నాయి, [ఆకాశములో] వారు చూసిన నక్షత్రములు జ్ఞానులను యేసును ఆరాధించునట్లు నడిపించుట [వంటివి]. మరియు ఆయన పొలములలో ప్రసంగించినప్పుడు, విత్తని లేక కోయని పక్షులను గూర్చి ఆయన విశేషముగా ప్రస్తావించాడు. ఇవన్నీ కూడా అద్భుతమైన బోధనా ఉపమానములయ్యాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ప్రభువు భవిష్యత్తులో మరలా తిరిగివచ్చినప్పుడు, నూతన ఆకాశములు మరియు నూతన భూమిలో ప్రత్యక్షమయ్యే మహిమకరమైన వెలుగు ఆదికాండములో ఇంతకు ముందే అద్భుతముగా నమోదు చేయబడింది, [ఎందుకంటే] దేవుడు దానిని ఆదియందు సృజించాడు. ఈ విశేషమైన ఉద్దేశ్యమును నెరవేర్చుట కొరకే దేవుడు వీటిని ఆదియందు సృజించాడని నేను నమ్ముతాను.
>
> రెవ. పీటర్ లియు, అనువాదము

దేవుని యొక్క దైవిక దయను గూర్చిన ఈ అవగాహనను మనస్సులో ఉంచుకొని, ఆయన నిబంధనకు అవసరమైన మానవ స్వామిభక్తిని ఇప్పుడు చూద్దాము.

## మానవ స్వామిభక్తి

దేవుడు మానవుల నుండి కోరిన స్వామిభక్తిని కనుపరచుటకు, వేదాంతవేత్తలు తరచుగా ఆది. 2:17ను ఎత్తి చూపారు, అక్కడ మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలమును తినవద్దని దేవుడు ఆదామును హెచ్చరించాడు. దేవుడు ఆశించిన స్వామిభక్తిలో ఇది కూడా ఒక భాగమన్న విషయము నిజమేగాని, ఆయన ఆజ్ఞలు ఈ ఒక్క నిషేధాజ్ఞకు మించినవిగా ఉన్నాయి.

వేదాంతవేత్తలు ఈ బాధ్యతలను అనేక విధాలుగా వర్ణించారు, కాని ఆదాము దేవుని నుండి సంపూర్ణమైన నైతిక నియమావళిని పొందాడని, అది తరువాత పది ఆజ్ఞలలో క్రోడీకరించబడింది అని అనేకమంది నమ్ముతారు. ఉదాహరణకు, 1647లో ముగించబడిన *వెస్ట్మినిస్టర్ కన్ఫెషన్ ఆఫ్ ఫెయిత్,* 19వ అధ్యాయము, 1 మరియు 2వ భాగములలో ఆదాము యొక్క బాధ్యతలను ఈ విధంగా వర్ణిస్తుంది:

> దేవుడు ఆదామునకు క్రియల నిబంధనగా ఒక ధర్మశాస్త్రమును ఇచ్చాడు, మరియు దీని ద్వారా ఆయన అతనిని మరియు అతని వారసులను వ్యక్తిగత, సంపూర్ణ, ఖచ్చితమైన, మరియు నిరంతర విధేయతకు కట్టుబడి ఉండునట్లు చేశాడు ... అతని పతనము తరువాత ఈ ధర్మశాస్త్రము ఒక సంపూర్ణమైన నీతిగల నియమముగా కొనసాగింది, మరియు ఆ విధంగా సీనాయి పర్వతము మీద దేవుని ద్వారా పది ఆజ్ఞల రూపములో ఇవ్వబడినది.

ఈ పాఠంలో, దేవుడు ఆశించిన రెండు రకముల మానవ స్వామిభక్తికి మన పరిశీలనను పరిమితము చేద్దాము. మొదటిగా, దేవుడు ఆదాము హవ్వలకు యాజక బాధ్యతలను అప్పగించాడు. రెండవదిగా, మిగిలిన సృష్టి అంతటి మీద ఆయన వారికి రాజరిక బాధ్యతలను అప్పగించాడు. మానవాళి యొక్క యాజక బాధ్యతలను ముందుగా చూద్దాము.

### యాజక బాధ్యతలు

తోట భూలోక దేవాలయముగా పని చేసింది కాబట్టి, మరియు ఆదాము హవ్వలు యాజకులుగా పని చేశారు కాబట్టి ఏదెను తోటలో ఆదాము యొక్క యాజక పాత్ర స్పష్టముగా కనిపిస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవాలయముగా, తోట మందిరమునకు, తరువాత దేవాలయమునకు సూచకముగా ఉన్నది. వాస్తవానికి, మందిరము ఏదెను తోట యొక్క ప్రతిరూపముగా ఉన్నది అని నిర్ధారించునట్లు దానిలో ఉన్న అలంకరణములు మరియు వస్తువులు అనేకమంది వేదాంతవేత్తలను పురికొల్పాయి. మందిరములోని దీపస్తంభము తోటలోని జీవ వృక్షమునకు ప్రతిరూపముగా ఉన్నది. మందిరము యొక్క తెరలను అలంకరించిన కెరూబులు మరియు నిబంధన మందసము ఆది. 3:24లో ఏదెను తోటకు కాపుదలగా ఉంచబడిన కెరూబులను జ్ఞాపకము చేస్తాయి.

ఏదెను తోట మందిరమునకు మరియు దేవాలయమునకు సూచకముగా ఉన్నట్లే, ఆదాము హవ్వలు ఆ పరిశుద్ధ భవనములో పరిచర్య చేసిన యాజకులకు సూచకములుగా ఉన్నారు. ఉదాహరణకు, ఆదికాండము 3లో దేవుడు ఆదాము హవ్వలతో మాట్లాడాడు మరియు వారి మధ్య నడిచాడు. లేవీ. 16 ప్రకారం, దేవుడు తన సన్నిధిని తరువాత కేవలం ప్రధాన యాజకునికి మాత్రమే బయలుపరచాడు, మరియు మందిరము మరియు దేవాలయములోని అతి పరిశుద్ధ స్థలములో మాత్రమే బయలుపరచాడు. తోటలో ఆదాముకు ఇవ్వబడిన బాధ్యతలు కూడా అతని యాజక కార్యమును తెలియపరుస్తాయి, ఎందుకంటే అవి మందిరములో యాజకుల యొక్క కార్యమునకు ఉపయోగించిన అదే పారిభాషిక భాషతో వర్ణించబడినవి. ఆది. 2:15లో మనము ఇలా చదువుతాము:

> మరియు దేవుడైన యెహోవా నరుని తీసికొని ఏదెను తోటను సేద్యపరచుటకును దాని కాచుటకును దానిలో ఉంచెను (ఆది. 2:15).

*అవద్,* అనగా "పని," మరియు *షమర్,* అనగా "కాయుట" అను రెండు హెబ్రీ క్రియా పదములు చాలా సామాన్య పదములైయున్నవి మరియు వీటికి అనేక అర్థములు కలవు. అయితే ఇవి రెండు కలిసి యాజక కార్యమును వర్ణించు ఒక పారిభాషిక వాక్యమును రూపొందిస్తాయి. ఉదాహరణకు, సంఖ్యా. 3:8లో మనము ఇలా చదువుతాము:

> మందిరపు సేవచేయుటకు ప్రత్యక్షపు గుడారముయొక్క ఉపకరణములన్నిటిని, ఇశ్రాయేలీయులు కాపాడవలసినదంతటిని, [లేవీయులు] కాపాడవలెను (సంఖ్యా 3:8).

> సృష్టి వృత్తాంతములో, ఆదాము హవ్వలు పాలించుటకు మరియు లోపరచుకొనుటకు మాత్రమే దేవుని స్వరూపములో చేయబడలేదుగాని, ప్రతినిధులుగా ఉండుటకు కూడా చేయబడ్డారు. ఇశ్రాయేలులోని యాజక పాత్ర వలెనె, వారు కూడా ఉండవలెనె — యాజకులు దేవునికి మానవజాతికి మధ్య ప్రతినిధులుగాను లేక మధ్యవర్తులుగాను ఉన్నారు — కాబట్టి ఆదాము హవ్వలు ఈ పనిని చేయుటకే సృజించబడ్డారు. వారు పాలించవలసి, సేవించవలసి, విధేయత చూపవలసియుండినది, తద్వారా భూమి మీద దేవుని ప్రతినిధులుగా ఉండవలసియుండెను, మీరు పితరులను చూసినప్పుడు, ఇశ్రాయేలు దేశమును మరియు ధర్మశాస్త్రమును చూసినప్పుడు, క్రొత్త నిబంధనను మరియు గొప్ప ఆజ్ఞను చూసినప్పుడు లేక అపొ. 1:8లో సాక్ష్యులుగా ఉండుటకు ఆత్మ మన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> మీదికి వచ్చినప్పుడు ఖచ్చితముగా దీనినే మనము చూస్తాము, ఇదంతా దేవుని పోలికెలో మరియు ఆయన స్వరూపమందు ఆదాము హవ్వలు సృజించబడిన దానిలో నాటబడియున్నది, వీరు కేవలం పాలించుట కొరకు మాత్రమేగాక, ఒక యాజకుని యొక్క ప్రధానమైన పాత్రగా ఆయన ఎలా ఉంటాడో చూపుటకు కూడా సృజించబడ్డారు.
>
> — ప్రొ. జెఫ్రీ ఏ. వోక్మర్

ఆదాముతో దేవుడు చేసిన నిబంధన నేటికి మానవులందరికీ వర్తిస్తుంది. కాబట్టి, ఈ యాజక భాద్యతలలో నుండి వెలువడు నైతిక బాధ్యతలను నెరవేర్చునట్లు మానవులు నేటికి దేవునికి బాధ్యులైయున్నారు. ఉదాహరణకు, మనమంతా దేవుని సేవించుటకు మరియు ఆయనను ఆరాధించుటకు, సృష్టిని సాగుచేసి దానిని భద్రపరచుటకు, మరియు సర్వలోకమును దేవుని సన్నిధి నిలుచు యోగ్యమైన దేవాలయముగా మలచుటకు పిలువబడితిమి. మరియు సంఘములో, దేవుడు మనకు, ఆయనకు స్తుతి మరియు విధేయత బలులను అర్పించు, మరియు లోకమునకు ఆయన మంచితనమును ప్రకటించు అదనపు బాధ్యతలను ఇచ్చాడు. 1 పేతురు 2:5, 9లో పేతురు సంఘమునకు సెలవిచ్చినట్లు:

> ఆత్మసంబంధమైన బలులనర్పించుటకు పరిశుద్ధయాజకులుగా ఉండునట్లు, మీరును సజీవమైన రాళ్లవలెనుండి ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు... అయితే మీరు చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు (1 పేతురు 2:5, 9).

ఆదాము హవ్వల యాజక బాధ్యతల దృష్ట్యా మానవుల స్వామిభక్తిని మనము చూశాము కాబట్టి, ఇప్పుడు వారి రాజరిక బాధ్యతలను చూద్దాము.

### రాజరిక బాధ్యతలు

ఈ పాఠంలో ఇంతకు ముందు మనము చూసినట్లు, దేవుని తరుపున సృష్టి యావత్తును పాలించుటకు దేవుడు ఆదాము హవ్వలను నియమించాడు. మరియు భూమియందంతటా ఆయన పరిపాలనను వ్యాపింపజేయుటకు మానవ జాతిని వృద్ధి చేయమని ఆయన వారికి ఆజ్ఞ ఇచ్చాడు. ఇది మానవాళి యొక్క రాజరిక బాధ్యత. ఆది. 1:28లో దేవుడు మానవాళికి ఇచ్చిన ఆజ్ఞను మరొకసారి వినండి:

> దేవుడు వారిని ఆశీర్వ దించెను; ఎట్లనగా మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను (ఆది. 1:28).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> సృష్టిలో ఆయన ప్రతినిధులుగా ఉండుటకు మరియు ఆయన తరుపున పాలించువారిగా నిలచుటకు దేవుడు మనలను సృజించాడు అనునది ఆదికాండము 1వ అధ్యాయములో ఉపయోగించబడిన "పోలికె" మరియు "స్వరూపము" అను పదములను అర్థము చేసుకొనుటకు ఒక సామాన్యమైన విధానముగా ఉన్నది. మరియు ఈ ఆలోచనను మనము మోషే వ్రాసిన విశాలమైన సాంస్కృతిక సందర్భములో నుండి వెలికితీస్తాము, ఆ సందర్భములో "పోలికె" మరియు "స్వరూపము" అను పదములు ఫరోలను మరియు రాజులను వర్ణించుటకు ఉపయోగించబడేవి మరియు ఫరో "దేవుని పోలికె"లో చేయబడ్డాడు అనగా ఆ సందర్భములో అతడు దేవుని యొక్క ప్రతినిధిగా ఉన్న నాయకుడు అని అర్థము... ఆదికాండము 2లో దేవుడు ఆదాము హవ్వలను తోటలో ఉంచి అక్కడ ఉన్న గడ్డిలో పండుకొని మేఘములను లెక్కపెట్టమని, లేక దగ్గరలో ఉన్న గొర్రెలను చూడమని చెప్పలేదని గుర్తించుట చాలా ప్రాముఖ్యమైయున్నది. కదా? ఆయన వారికి తోటలో ఒక పనిని మరియు ఉద్దేశ్యమును ఇచ్చాడు కదా? ఆయన వారిని అక్కడ తోటను కాయుటకు మరియు సాగుచేయుటకు ఉంచాడు, అనగా ఇది సృష్టితో కలసి పని చేయు బాధ్యత, మరియు దేవునికి ఇష్టమైన విధముగా, మరియు సృష్టి అంతా వృద్ధి చెందు విధముగా సృష్టిని మలచుటలో మరియు రూపుదిద్దుటలో సహాయము చేయు బాధ్యత వారికి ఇవ్వబడింది. ఇది మానవులైయుండుటలో ఒక భాగమైయున్నది. ఈ విధంగా దేవుడు ఆయన మనలను ఉంచిన ఈ సృష్టిలో ఒక ప్రతినిధిత్వ బాధ్యతను నెరవేర్చుటకు మనలను సృజించాడు.
>
> — డా. మార్క్ కర్తెజ్

వారు నివసించుచున్న ఏదెను తోట యొక్క సరిహద్దులను విశాలపరచునట్లు పరలోకము యొక్క గొప్ప రాజు మానవాళిని తన రాజరిక సామంతులుగా ఉండుటకు నియమించాడు. వారు ఫలించి, వృద్ధి చెంది, తోటను కాసిన విధముగానే భూమి యంతటిని కాయువారిగా ఉండాలని ఆయన కోరాడు. తుదకు, మానవాళి దేవుని పరలోక రాజ్యము యొక్క కొనసాగింపుగా విశ్వము*నంతటిని* దేవుని యొక్క భూలోక దేవాలయముగా మలచాలి. మరియు నేడు కూడా మనకు ఈ బాధ్యత ఇవ్వబడియున్నది. మత్తయి 6:10లోని పరలోక ప్రార్థనలో, యేసు మనకు ప్రార్థించుటను నేర్పించాడు:

> నీ రాజ్యము వచ్చుగాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక (మత్తయి 6:10).

ఆయన పరలోక రాజ్యమును భూమి మీద వ్యాప్తి చెందించు బాధ్యత మానవులకు ఇవ్వబడినది. మన ప్రార్థనల కొరకు యేసు ఇచ్చిన హెచ్చరికలు దీనిని ప్రతిబింబిస్తాయి. మరియు ఈ బాధ్యత విశేషముగా సంఘములో ఆయన యొక్క నమ్మకమైన ప్రజలకు ఇవ్వబడినది. మనకు ఇవ్వబడిన ప్రతి బాధ్యతను భూమి మీద దేవుడు మనకిచ్చిన అధికారముగా మనము చూడాలి. మరియు ఈ సృష్టిని

సంరక్షించుటకు మరియు పాలించుటకు మనకు ఇవ్వబడిన తలాంతులను మరియు వనరులను మనము ఉపయోగించాలి. మనము ఇళ్లలో ఉన్నను, సంఘములో ఉన్నను, లేక ఇంకా ఎక్కడ ఉన్నను, మనము చేయు ప్రతిపనిలో మన గొప్ప రాజును సేవించుటకు మరియు ఆయనకు ప్రతినిధిగా ఉండుటకు మనము పిలువబడితిమి.

ఆదాముతో దేవుడు చేసిన నిబంధనలో దైవిక దయను, మానవ స్వామిభక్తి యొక్క అవసరతను ఇప్పటి వరకు మనము చూశాము కాబట్టి, ఇప్పుడు మానవాళి యొక్క విధేయత మరియు అవిధేయతలకు కలుగు పరిణామాలను చూద్దాము.

## పరిణామాలు

ఆదాముతో దేవుడు చేసిన నిబంధన వారు ఆయనకు స్వామిభక్తిని చూపితే ఆశీర్వాదములను, మరియు స్వామిద్రోహమును చూపితే శాపములను వాగ్దానము చేసింది. మరియు మనము ఇంతకు ముందు ప్రస్తావించినట్లు, అవిధేయతకు పరిణామము మరణమైయున్నది. ఆది. 2:17లో దేవుడు ఆదాముతో ఇలా అన్నాడు:

> అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను (ఆది. 2:17).

ఇప్పుడు, పురాతన హెబ్రీ చెట్ట గ్రంథములు ఒకనికి ఇవ్వవలసియుండిన ఖచ్చితమైన శిక్షలను తెలియజేయుటకు బదులుగా ఒకనికి ఇవ్వదగిన గరిష్టమైన శిక్షను గూర్చి తెలియపరచాయి. అయితే ఆదికాండము 2:17లో దేవుని మాటలు అవిధేయతకు గరిష్టమైన శిక్షను సూచించినా లేక ఖచ్చితమైన శిక్షను సూచించినా, మానవులు దేవుని నిబంధనకు అవిధేయత చూపుట ద్వారా కొన్ని తీవ్ర పరిణామాలు ఉండేవి. స్పష్టముగా, మన మొదటి తల్లితండ్రులు మరణమునకు పాత్రులైయుండిరి.

ఆదాము హవ్వల పాపము వలన కలిగిన ఒక పరిణామము ఏమిటంటే, వారు దేవుని శిక్షా విధికి పాత్రులై, మనము ఇంతకు ముందు ప్రస్తావించిన చట్టపరమైన మరణమును అనుభవించారు. రోమా 8:10లో ఆత్మీయ జీవము మరియు మరణమును గూర్చి పౌలు చేసిన బోధ వారు ఆత్మీయముగా మరణించారని, మరియు వారి స్వాభావిక వారసులందరినీ అదే శిక్షా విధిలో పాలివారిగా చేశారని సూచిస్తుంది. అంతేగాక, ఆది. 3:22-24లో మనము చదువునట్లు, ఏదెను తోటలోని ఆయన సన్నిధిలో నుండి దేవుడు వారిని బయటకు త్రోలివేశాడు. మరియు వారి పాపము వలన, సృష్టి స్వయంగా భ్రష్టత్వము అను బానిసత్వములో ఉంచబడింది.

> ఆదాము పాపము యొక్క ప్రభావము ఏమిటంటే, అది ప్రాథమికముగా దుష్టత్వము కొరకు ఒక ద్వారమును తెరిచింది. వారి పాపము లోకములోనికి దుష్టత్వమును అనుమతించింది, మరియు ఫలితంగా, ప్రతిది దుష్టత్వముతో కలుపితమైపోయింది, ప్రతిది దుష్టత్వము ద్వారా బలహీనపరచబడింది, మరియు విశేషముగా, దుష్టత్వము ద్వారా దేవుని ఉద్దేశ్యములకు ఆటంకము కలిగింది. కాబట్టి, ఇది మానవాళి మీద, మన దేహముల మీద, మన మనస్సుల మీద



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ప్రభావము చూపుతుంది. ఇది స్వయంగా సృష్టి యొక్క నిర్మాణము మీద ప్రభావము చూపింది, ఫలితంగా రోమా 8 సెలవిచ్చుచున్నట్లు అది మూల్గుచు దాని విమోచన కొరకు ఎదురుచూస్తుంది. మరియు అవును, అనుబంధముగా, మానవులుగా మన మధ్య ఉన్న అనుబంధముల మీద అది ప్రభావము చూపుతుంది, మరి ముఖ్యముగా దేవునితో మన అనుబంధము మీద ప్రభావము చూపుతుంది... ఈ విధంగా, దుష్టత్వము పరిష్కరించబడవలసిన ఒక సమస్యగా మారిపోయింది. ఒక అవిధేయ కార్యము కారణంగా దుష్టత్వము యొక్క ద్వారము తెరువబడినప్పటికీ, ఇది ఒక గుడ్డును పగలగొట్టుటను పోలియున్నది. దుష్టత్వమును చిన్నచూపు చూచుట సరియైన పని కాదు, అది సృష్టి క్రమమును పూర్తిగా భ్రష్టము చేసింది. కాబట్టి ఆదాము హవ్వలు చేసిన పాపమును వర్ణించుటకు బైబిలులో కొన్ని వరుసలు మాత్రమే సరిపోతాయి, కాని దానిని తిరగ వ్రాయుటకు కొన్ని వేల పేజీలు పట్టాయి.

— డా. టిమ్ ఫోస్టర్

మానవాళి పాపము వలన భయంకరమైన పరిణామాలు కలిగినప్పటికీ, దేవుడు మన మొదటి తల్లిదండ్రులను వెంటనే చంపలేదు; ఆయన వారిని భౌతికముగా సజీవులుగా ఉంచాడు. అంతేగాక, వారు క్రొత్తగా పొందిన పాపపు స్థితిలో వారికి దయను చూపాడు. ఉదాహరణకు, ఆయన వారిని పరోక్షముగా ఆత్మీయ జీవితమునకు పునరుద్ధరించాడు, ఇది వారు తమ పిల్లలను విశ్వాసములో పెంచమని ఆయన కోరుటలో, మరియు ఆది. 4:1, 25లో హవ్వ చూపిన విశ్వాసములో రుజువు అవుతుంది. అంతేగాక, పాపము యొక్క పరిణామములన్నిటి నుండి వారిని విమోచించుటకు ఒక విమోచకుని పంపుతానని దేవుడు వాగ్దానం చేశాడు. నిషిద్ధమైన ఫలమును తినుటకు హవ్వను మాయచేసిన సర్పమును దేవుడు శపించినప్పుడు ఈ వాగ్దానము ప్రత్యక్షమవుతుంది. ఆది. 3:15లో దేవుడు సర్పముతో పలికిన మాటలను వినండి:

> మరియు నీకును స్త్రీకిని నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీద కొట్టును; నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను (ఆది. 3:15).

తుదకు క్రీస్తు విమోచకునిగా వచ్చి, నిబంధనను పరిపూర్ణముగా నెరవేర్చి, దేవుని నిబంధన ఆశీర్వాదములను పొందుకొని, ఆయన విమోచించినవారికి నిబంధన వాగ్దానములను కృపతో పంచుతాడు.

ఇప్పుడు, ఆదికాండములో ఆదాము హవ్వల చరిత్ర ఆదాము నిబంధనలోని ఆశీర్వాదములన్నిటిని స్పష్టముగా వర్ణించదు. అయితే వృద్ధి చెంది భూమిని పాలించుటయే స్వయంగా విధేయతకు ఆశీర్వాదములు అని ఆది. 1:22, 28 సూచిస్తాయి. వారసుల ఆశీర్వాదమును గూర్చి మాట్లాడు ద్వితీ. 7:14, మరియు భూమిని పాలించు ఆశీర్వాదమును గూర్చి మాట్లాడు 2 తిమోతి 2:12 వంటి వాక్యభాగములలో ఈ ఆలోచన నిర్ధారించబడుతుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అంతేగాక, ఆది. 3:22-24లో ఆదాము హవ్వలను తోటలో నుండి వెలివేయుట, కొంత వరకు జీవవృక్షము నుండి వారిని దూరముగా ఉంచు ఉద్దేశ్యముతో చేయబడింది. వారు విధేయులుగా ఉండియుంటే, వారు దాని ఫలములను తినియుండేవారు, మరియు దేవుని సహవాసము మరియు ఆయన సన్నిధిలో నిత్యము నివసించుటకు వారికి అవకాశము లభించేది. కాబట్టి, నిత్య జీవము కూడా వారి విధేయతకు కలిగిన ఆశీర్వాదము అని మనము చెప్పవచ్చు. మరియు ఈ ఆలోచనను రోమా. 5:12-19 బలపరుస్తుంది, మరియు ఆదాము విఫలమైన చోట జయమును పొందుట ద్వారా యేసు మన కొరకు జీవమును సాధించాడని ఇది బోధిస్తుంది.

అంతేగాక, ఆదాము మానవ జాతికి నిబంధన శిరస్సుగా ఉన్నాడు కాబట్టి, అతని స్వామిభక్తి మరియు స్వామిద్రోహము వలన కలిగిన పరిణామాలు మానవాళి అంతటికి జీవ మరణములకు కారణమయ్యాయి. విషాదకరముగా, ఆదాము హవ్వలు దేవునికి అవిధేయులయ్యారు, కాబట్టి వారు మరియు వారి యొక్క స్వాభావిక లేక సామాన్య వారసులు పాపము, భ్రష్టత్వము మరియు మరణమునకు పాత్రులయ్యారు. అయితే దేవుని దైవికమైన దయ అప్పటికీ కార్యము చేసింది, మరియు ఆయన వాగ్దానము చేసిన విమోచకుడైన యేసు ద్వారా ఒక తప్పించుకొను మార్గమును అందించింది.

## ముగింపు

ఆదియందు మానవులు ఏ విధంగా ఉండేవారు అను విషయమును గూర్చిన ఈ పాఠంలో, బైబిలు కథనములు మరియు వాటి యొక్క చారిత్రికత దృష్ట్యా మానవాళి యొక్క సృష్టిని, మిగిలిన సృష్టి అంతటి మీద మానవుల యొక్క ఆధిక్యతను మనము చూశాము. భౌతిక దేహములుగా మరియు అభౌతిక ప్రాణములుగా మన అస్తిత్వముల యొక్క కూర్పును మనము వర్ణించాము. మరియు ఆయన దైవిక దయ, ఆయన ఆశించు మానవ స్వామిభక్తి, విధేయత మరియు అవిధేయతకు కలుగు పరిణామాల దృష్ట్యా దేవునితో మానవాళి యొక్క ఆరంభ నిబంధన అనుబంధమును మనము చూశాము.

సృష్టిలో దేవుడు మానవాళికి ఇచ్చిన గౌరవము మరియు ఘనతను గూర్చి ఆలోచించుట అమోఘముగా ఉంటుంది. స్పష్టముగా, పాపము మనకు భయంకరమైన సమస్యలను కొని తెచ్చింది. అయితే ఆ పాపమును జయించుటకు, మరియు మానవాళిని మరియు మిగిలిన సృష్టిని దాని యొక్క పూర్వ వైభవములోనికి నడిపించుటకు ఆయన కలిగియున్న ప్రణాళికలను అర్థము చేసుకొనుటకు దేవుడు మానవుల కొరకు కలిగియున్న ఉద్దేశమును తెలుసుకొనుట ప్రాముఖ్యమైన మొదటి మెట్టైయున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.